# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం 26 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


# 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఎండలు తీవ్రమయ్యాయి. నిన్న నిజామాబాద్, ఆదిలాబాద్ నిర్మల్, మంచిర్యాలలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.అత్యధికంగా నిజామాబాద్ లోని సీహెచ్ కొండూరులో 45.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, సిరిసిల్లకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు పలు జిల్లాల్లో 3 రోజుల పాటు ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు రాష్ట్రంలో రేపటి నుంచి వర్షాలు మొదలవుతాయని తెలంగాణ వెదర్‌మ్యాన్ అంచనా వేశారు. రేపటితో వడగాలులు ముగుస్తాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 25 నుంచి 27 వరకు భారీ వర్షాలు, ఈదురుగాలులు వీస్తాయని, ముఖ్యంగా 26న వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. హైదరాబాద్ నగరంలోనూ వర్షాలు కురుస్తాయని వివరించారు.

# సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు..




ప్రజా గొంతుక డెస్క్ భారత్ సమ్మిట్ చారిత్రాత్మకమైనదని, దీనిని ద్వారా ప్రపంచ దేశాలకు కాంగ్రెస్పార్టీ ప్రభుత్వం దిశా నిర్దేశం చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ప్రపంచంలో కోల్డ్ వార్ జరుగుతున్న సమయంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయినప్పుడు కొన్ని దేశాలతో కలిసి ఆనాటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అలీన విధానాన్ని తీసుకొని ప్రపంచానికి దిశా నిర్దేశం చూపారని వివరించారు. శు క్రవారం హెచ్ఐసిసిలో జరిగిన భారత్ సమ్మిట్ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అహింస సత్యం సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో మరోసారి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ ద్వారా దిశా నిర్దేశం చేస్తున్నదని చెప్పారు.

# ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా మేం మద్దతిస్తాం

ప్రజా గొంతుక డెస్క్ పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా మేం మద్దతునిస్తామని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.శుక్రవారం శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ ఉగ్రదాడిలో గాయపడి అనంతనాగ్ జీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను, లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలిశారు. ఉగ్రదాడి జరిగిన తీరు..అనంతర పరిణామాలపై చర్చించారు. జమ్మూ కాశ్మీర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో, స్థానికులతో విడివిడిగా సమావేశమయ్యారు. అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. పహల్గావ్ ఉగ్రచర్యను విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని గుర్తు చేశారు.





# పార్టీలు చూడం.. కఠినంగా శిక్షిస్తాం

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ మాట చెప్పారంటే%ొ దానికి అనుగుణంగానే ముందుకు సాగుతూ ఉంటారు. ఈ విషయం ఇప్పటికే పలు సందర్భాల్లో నిరూపితం కాగా..తాజాగా శు క్రవారం నాటి తన పిఠాపురం పర్యటనలోనూ ఇదే విషయాన్ని ఆయన మరోమారు నిరూపించారు. అక్రమ, అసాంఘీక కార్యక్రమాలను ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని చెప్పిన పవన్%ొ% వాటికి పాల్పడ్డ వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అంతేకాకుండా అలాంటి వారి విషయంలో పార్టీలను చూడబోమని కూడా తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు ఏ పార్టీ వారు పాల్పడినా కూడా పార్టీలను చూడకుండా శిక్షలు అమలు చేస్తామని పవన్ విస్పష్టంగా ప్రకటించారు.






# పూరీ బీచ్‌లో కెసిఆర్ సైకత శిల్పం..

ప్రజా గొంతుక డెస్క్ బిఆర్ఎస్ రజతోత్సవం తెలంగాణ ఇంటి పండుగ అని పేర్కొన్నారు. కుంభమేళా తరహాలో నిర్వహిస్తున్న ఈ వేడుకకు ప్రతి ఇంటి నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఒడిశాలోని పూరీ బీచ్‌లో రూపొందించిన కెసిఆర్ సైకత శిల్పాన్ని శుక్రవారం బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి ఎంఎల్‌సి కవిత ఆవిష్కరించారు. సైకత శిల్పం రూపొందించిన రవీందర్ యాదవ్‌ను కవిత అభినందించారు. ఈ సైకత శిల్పానికి సంబంధించిన వీడియోను రవీందర్ యాదవ్‌తో కలిసి కవిత విడుదల చేశారు. పార్టీ ప్రస్థానం మొత్తం వివరించేలా సైకత శిల్పం బాగుందని.. పూరీ బీచ్‌లో ప్రముఖ సైకత శిల్పుల ఆధ్వర్యంలో దీనిని రూపొందించడం అభినందనీయమని అన్నార

# శాంతి ర్యాలీ పాల్గొన్న సీఎం

ప్రజా గొంతుక డెస్క్ జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా హైదరాబాద్‌లో శాంతి ర్యాలీ జరిగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రవాద చర్యలను ఖండించారు.ఈ శాంతి ప్రదర్శన పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమై ట్యాంక్‌బండ్‌పై ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో బాధితులకు సంఘీభావం తెలపాలని, ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతలు సమావేశమై చర్చించారు



# కర్రెగుట్టల్లో బాంబుల మోత

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రికొత్తగూడెం జిల్లా చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు భారీ బలగాలతో కూంబింగ్ గత రెండు మూడు రోజుల నుంచి నిర్వహిం స్తున్నారు.కర్రెగుట్టలో ఆపరేషన్ మొదలైంది. గురువారం జరి గిన ఎన్ కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు.దీంతో సరిహద్దు జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల మండలం, ములుగు జిల్లాలోని వాజేడు మండలం, వెంకటాపురం, దుమ్ము గూడెం తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పోలీసులు అప్రమత్త మయ్యారు.తెలంగాణ సరిహద్దు ప్రాంతాలు దిగ్బంధమ య్యాయి. కేంద్ర బలగాలు కర్రెగుట్ట ప్రాంతాల్లో మందుపాత ర్లను గుర్తించి నిర్వీర్యం చేస్తున్నాయి. ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి మావోయిస్టులు తెలంగాణ ప్రాంతాల్లోకి రాకుండ ఉండేందుకు ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా పోలీసు యంత్రాంగం అప్రమ త్తమైంది. ఆపరేషన్ కగార్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేప ట్టిన మావోయిస్టుల ఏరివేత కార్యక్రమంతో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ ప్రాంతాల్లో ఉన్న రహదారు లను మూసివేసి అడుగడుగున పోలీసులు దిగ్బంధాన్ని చేప ట్టారు.కర్రెగుట్టలు భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని చర్ల, దుమ్ము గూడెం ప్రాంతాల్లో అతి సమీపంలో ఉన్నాయి. ములుగు జిల్లా లోని వాజేడు, వెంకటాపురం మండలాలు సైతం భద్రాద్రి జిల్లా సరిహద్దులో ఉండటంతో ఎట్టి పరిస్థితుల్లోనూ మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా ఉండేందుకు పోలీసు బలగా లను అప్రమత్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో రాకపోకలు కొన సాగించకుండా చెకోపోస్టులను సైతం సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటుచేసి పోలీసులు వచ్చే వాహనాలను 24 గంటలపాటు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కర్రెగుటల్లో2500 మంది మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం కర్రెగుట్ట బాంబుల మోతతో దద్దరిల్లడంతో ఆయా ప్రాంతంలో ఉన్న భీమారం పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసు బేస్ క్యాంపు నుంచి ముందుకు వెళ్లడానికి వీలు లేకుండా నిలిపివేశారు. గ్రామ స్థులు కూడా ఆ ప్రాంతంలోకి రాకుండ కట్టుదిట్టమైన చర్యలు చేశారు.ఎవరు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచిస్తు న్నారు.ఛత్తీస్గఢ్లోకి పూజారి కంకేరీ వైపు బలగాలు రహదారులను దిగ్బంధం చేసి పోలీసులు అప్రమత్తం చేశారు. చర్ల ములుగు,వాజేడు, వెంకటాపురం, పోలీసులు ముమ్మురంగా తనిఖీలు చేస్తూ కూంబింగ్ నిర్వహిస్తోన్నారు. తెలంగాణ లోని ములుగు,భద్రాద్రి జిల్లాలకు చెందిన పోలీసు -యంత్రాంగం, అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు కర్రె గుట్టల్లో జరుగుతున్న సమాచారాన్ని తీసుకుంటు మావోయి స్టుల కదలికలను పసికడుతున్నారు.ఇప్పటికే భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ములుగు,వరంగల్ జిల్లాలో ఉన్న మావోయి స్టుల సానుభూతి పరులు మిలీషియా సభ్యులు కిందిస్థాయి క్యాడర్ సైతం అటు వరంగల్,ఇటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఎదుట లొంగి పోతున్నారు.ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారు. సుమారు 250 మందికి పైగా ఇటీవల కాలంలో పోలీసులు ఎదుట వివిధ ప్రాంతాలు వివిధ రాష్ట్రాలకు చెందిన మావోయి స్టులు లొంగిపోయారు. వారికి ప్రభుత్వం తరపున అందచేసే ఆర్థిక సహాయాన్ని సైతం పోలీసులు అందచేస్తున్నారు.మొత్తం మీద జిల్లా సరిహద్దు ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రత బలగాలను ఏర్పాటు చేశారు. వాహనదారులు,కొత్తగా ఆ ప్రాంతం నుంచి వచ్చే వారిని, అనుమానం వచ్చిన వారిని పూర్తిస్థాయిలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.కర్రె గుట్టల ఎన్ కౌంటర్ తో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైందని చెప్పవచ్చు.



## ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తా చాటిన పత్రాల శ్రీజ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 25:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్ర తాజా మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, సోదరుడు పత్రాల దేవేందర్ గౌడ్, కూతురు పత్రాల శ్రీజ ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చాటి శివంపేట మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం జరిగింది. రెండు రోజుల క్రితం తెలంగాణ ఇంటర్మీడియట్ ఎక్యూటేషన్ హైదరాబాద్ వెల్లడించిన సెకండ్ ఇయర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో పత్రాల శ్రీజ 1000 మార్కులకు 990 మార్కులు సాధించి తాను ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే సుమారు 15 లక్షలకు పైగా వ్రాసిన జేఈఈ మెయిన్స్ లో 91 పర్సెంటేజ్ లో జేఈఈ అడ్వాన్స్ పరీక్షకులకు రావడం జరిగింది. గతంలో కూడా పదో తరగతి పరీక్షల్లో పదికి పది మార్కులు సాధించి, అప్పటి తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, శ్రీజను అభినందించి సన్మానించడం జరిగింది. రానున్న రోజుల్లో పై చదువులలో కూడా మంచి ప్రతిభను కనబరిచి గ్రామానికి, మండలానికి,జిల్లాకి,రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు చేయాలని చెప్పడం జరిగింది. మండలానికి గుర్తింపు తీసుకొచ్చిన శ్రీజకు స్థానిక నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి, శివంపేట మండల తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రాజంపేట పద్మా వెంకటేష్, పైనం యాదగిరి పలువురు ప్రముఖులు, శ్రీజ కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఉద్యమస్ఫూర్తిని రగిలించిన గులాబీ జెండా

-అసెంబ్లీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముస్తాబైంది. ఈ వేడుకల సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జగద్గిరిగుట్ట మగ్దూంనగర్లో పార్టీ జెండా దిమ్మెకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గులాబీ రంగును వేస్తూ నాయకులు, కార్యకర్తలను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉద్యమస్ఫూర్తిని రగిలించిన జెండా....తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జెండా... అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా తెలంగాణ అభివృద్ధిని గత పదేళ్ల కాలంలో ఉరుకులు పెట్టించినది ఈ జెండా అని ప్రజాసంక్షేమాన్ని విస్మరించే ప్రభుత్వాలను నిగ్గదీస్తూ తెలంగాణ ప్రజలకు సంక్షేమాన్ని అందించే విధంగా పాలకుల మెడలు వంచేది ఈ జెండానేనని తెలంగాణ ప్రజలకు ఎల్లవేళలా రక్ష ఈ జెండాఅని ఇంతటి ఘనచరిత్ర కలిగిన ఈ జెండా, మన జెండాను గులాబీ జెండా రజతోత్సవ వేడుక పండుగకు జగద్గిరిగుట్ట డివిజన్ నుంచి భారీగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లి ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు పాపులు గౌడ్, శశిధర్, అజం, శశిధర్ ముదిరాజ్, ముంతాజ్, రామరాజు,మహేందర్ రెడ్డి, జైహింద్, నర్సింగ్ గౌడ్, రాములు, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



## గురు పీఠం దేవాలయాలలో ప్రతిష్టించే విగ్రహాలకు ఊరేగింపు.

వేద పండితులు శ్రీ శాస్త్ర వాహన శర్మ ప్రత్యేక పూజలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 25:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో గురువారం సాయంత్రం గూడూరు రైస్ మిల్ వద్ద యువకులు, మహిళలు, భక్తి భావనతో కేకలతో, ఉత్సాహంతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి విగ్రహాలను ఊరేగింపుగా శివంపేటలోని పురాతనమైన రామాలయం వద్దకు తీసుకువచ్చి, శివంపేటలో ప్రధాన వీధుల గుండా మేళా, తాళాలతో ఊరేగింపు నిర్వహించి, అక్కడి నుంచి ఊరేగింపు గూడూరు గ్రామానికి వెళ్లి గ్రామంలో సైతం మహిళలు, మంగళహారలతో హారతులతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపు వేడుకల్లో హైకోర్టు న్యాయవాది శ్రీ గురుపీఠం ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్, బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ప్రముఖ వేద పండితులు శాస్త్రుల వామన శర్మ, నోముల హనుమంత్, రాజ్యం భిక్షపతి, శ్రీ గుపీఠం సేవా సభ్యులు జంగం వెంకటేష్, కొంతాన్ పల్లి సత్యనారాయణ, కుమ్మరి భాస్కర్, గోనయ్య, విశ్వ శ్రీ లాచాంబర్స్ సభ్యులు నల్లపల్లి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, భజన బృందం సభ్యులు గూడూరు, శివంపేట గ్రామాల ప్రజలు, భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్దకల్ (ప్రజా గొంతుక)

కవి -అవనిశ్రీ.

ఓ కాశ్మీరమా
నీ దేహం
ఇప్పుడు మంచుతో కాదు
మతంతో తడిసిపోయింది
ఓ నా భూతలస్వర్గమా
నీ శరీరం ఇప్పుడు
దేవదారు వృక్షాలతో కాదు
దేశ ప్రజల రక్తంతో నిండిపోయింది.
నీ ఒంటిపై పారే జీలం చీనాబ్ నదుల్లో
నిన్నటిదాకా మంచినీళ్ళు ప్రవహిస్తే
ఇప్పుడు
పహల్గంలో కనుమూసిన ఆప్తుల కన్నీరు ప్రవహిస్తుంది.
ఓ నా కాశ్మీరమా!!
ఈ దేశ పాలకులకు నువ్వొక ఆటబొమ్మవు
రాజకీయ ఎత్తుగడలకు
నువ్వొక పతాక శీర్షికవు.
కాశ్మీరం
నెత్తురు తిలకం దిద్దుకుంది
మతం రాజకీయం కలగలిసి
తెల్లటి మంచులో
రక్తం పారుతుంది.
మతం తలకెక్కితే ఉన్మాదమే
అంతేందుకు
చరిత్ర పొడుగునా
మనదేశంలో మతం మంటలకు
ఎన్ని కంఠాలు తెగిపడలేదు ?
తూటాకు ఏ కృతజ్ఞత ఉండదు
పెళ్ళైన నవ జంటలైన
పాలుతాగే పసికందులైన
నిండు గర్భిణులైన
సామాన్య జనమైన
అందర్నీ ముక్తకంఠంతో నేలకూల్చడమే.
అనాదిగా ఎడతెగని సమస్య కాశ్మీర్
కూలిన దేహాలకు ఏ వీలునామా రాసిస్తారు
తల్లడిల్లుతున్న గుండెకోతలకు
ఏ ప్రసంగం ద్వారా నివాళి అర్పిస్తారు ఈ పాలకవర్గం. 9985419424

## పలు వివాహం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు...

-యువనేత సాయి సాకేత్ రెడ్డి,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం గద్వాల టౌన్ %ఒ% మల్దకల్, మరియు గద్వాల మండల పరిధిలోని వివిధ గ్రామంలోని వివాహం వేడుకలు హాజరైన నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయు డు బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఎమ్మెల్యే తనయుడువారి వెంట ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ , మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ శ్రీమన్నారాయణ, నాయకులు మధుసూదన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ , సవారన్న , నరేందర్ రెడ్డి, పూడూరు శ్యామ్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీనివాస యాదవ్, పూడూరు పాండు , నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సాకలి నరసమ్మ మృతి..

సంతాపం ప్రకటించినఅయిజ అఖిలపక్ష కమిటీ,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా గొంతుక):

అయిజ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాకలి మదికుమార్ గారి తల్లి నరసమ్మ మృతికి సంతాప ప్రకటించిన అఖిలపక్ష కమిటీ నాయకులు అయిజ మండల కేంద్రంలో టీచర్స్ కాలనీలో అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాకలి మధు తల్లి నరసమ్మ నిన్న రాత్రి మరణించింది. ఆమె మృతికి అయిజ అఖిల కమిటీ నాయకులు టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, డాక్టర్ తాహిర్, దండోరా ఆంజనేయులు, నాగర్ దొడ్డి కిరణ్, విలేఖరి మద్దిలేటి తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.



## సిఎం ఆర్ ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే విధేయుడు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా గొంతుక):

గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని పార్దిపురం గ్రామానికి చెందిన దేవి కి సీఎం ఆర్ ఎఫ్ ద్వారా 21,000/- రూపాయల చెక్కులను అందించడం జరిగినది.ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా సూరారం డాక్యుమెంట్ రైటర్ల నిరసన

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




పహల్గామ్ ఉగ్రదాడి పట్ల దేశ వ్యాప్తంగా ఆవేదన వ్యక్తమవుతున్న తరుణంలో కత్బుల్లాపూర్, సూరారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే డాక్యుమెంట్ రైటర్లు తనదైన శైలిలో నిరసన తెలిపారు. ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన దారుణ సంఘటనపై డాక్యుమెంట్ రైటర్లు శు క్రవారం నల్ల బ్యాచులు ధరించి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సంఘం ప్రతినిధి రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ… “దేశ భద్రతను ఛిన్నాభిన్నం చేయాలని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరులైన 28 మంది కుటుంబాల పట్ల మేము ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి అని వ్యాఖ్యానించారు. దేశ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా అమాయకుల ప్రాణాలు పోనివ్వకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్యుమెంట్ రైటర్లు పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ భావాలను వ్యక్తపరిచారు. ఇలాంటి సంఘటనలపై సమాజం మేల్కొని సంఘీభావంతో స్పందించడం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.



## బిఆర్‌ఎస్‌పార్టీలోకిభారీగాచేరికలు

గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామ రక్ష,గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంచిన్నపాడు,ఎములోనిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్వాలనియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు సమక్షంలో వారి స్వగృహానికి నందు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా చిన్నపాడు గ్రామం నుంచి పార్టీలో చేరినవారుకోట్లసవారన్న,రంగస్వామి,బస్వరాజు,వాగుమంట గోపాల్,భూపానినరసింహులు,వాగుమంటఆంజనేయులు,కొత్త బావి రాజు,సుధాకర్,పోతులనరసింహులు,జూలకల్ వెంకటేష్,కావాలి భీమన్న,ఏనుగుల నాగరాజు మరియు ఎములోనిపల్లిగ్రామం నుంచిమల్లేష్,కె.లక్ష్మణ్,విష్ణు,ప్రవీణ్,శివ,దండుగోపాల్,మహానంది,పూజారి ఆంజనేయులు,దండు కురుమన్న,పూజారిగోవింద్,సవరన్న,దండు కోటి, సాయిరాములు,దండు ఆంజనేయులు, దండు లక్ష్మన్న,దండు మహేష్ మరియు తదితరులు కి బాసు హనుమంతు నాయుడు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మోనేష్,వెంకటేష్నాయుడు,శ్రీరాములు,ముని మౌర్య,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎండలు పెరుగుతున్న సందర్భంలో...

తెలంగాణ రాష్ట్రంలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలలి, జోగులాంబ గద్వాల జిల్లా ఏప్రిల్ 25 (ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్రంలో వడదెబ్బ తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ నిపుణులు చెప్తున్నారు. తదుపరి మీరు బయటకు వెళ్లేటప్పుడు ఎండ తీవ్రతలో పోకూడదు అలాగే అత్యవసర పరిస్థితి ఉంది అనుకుంటే, గొడుగు లేదా టు%ఎ%వాల్ వేసుకొని వెళ్ళవలెను, మరియు ఏప్రిల్ మే జూన్ రెండో వారం వరకు ఎండలు తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెప్తున్నారు మీరు మీ పిల్లలను స్కూళ్లకు వేసవి సెలవులు ఉన్న సందర్భంగా.. పిల్లలను ఎటువంటి పరిస్థితిలో బయటకు పంపకూడదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గుర్తుపెట్టుకోవాలి విద్యార్థులకు చెప్పాలి. కొన్ని జిల్లాల్లో ఎండ తీవ్రతకు సంబంధించిన సమాచారం ప్రకారం మరో ఏడుగురు మృతి3 రోజుల్లో వడదెబ్బతో దాదాపు 30 మంది మృతిఎండ తీవ్రత తట్టుకోలేక పిట్టల్లా రాలిపోతున్న జనాలుఖమ్మం జిల్లాలో ఇద్దరు, నిర్మల్ జిల్లాలో ఇద్దరు, జగిత్యాల జిల్లాలో ఒకరు, సూర్యాపేట జిల్లాలో ఒకరు, జనగామ జిల్లాలో ఒకరు వడదెబ్బతో మృతి చెందారు.ప్రభుత్వం కనీస అవగాహన కల్పించడం లేదని ప్రజలు మండిపాటు..రోజురోజుకు ఎండ తీవ్రత పెరగడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు.

## బీఆర్ఎస్ పై ప్రజలకు పూర్తి నమ్మకం పోయింది

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



బీఆర్ఎస్ రజతోత్సవ సభను అడ్డుకోవాల్సిన అవసరం మాకు లేదు.సభకు జనం వచ్చే పరిస్థితి లేక ఆ నిందను కాంగ్రెస్ పార్టీపై వేయాలని చూస్తున్నారు.బీఆర్ఎస్ కమిషన్ ల కోసం టీం వర్క్ చేస్తే,కాంగ్రెస్ అభివృద్ధి కోసం టీం వర్క్ చేస్తుంది.ఇంకా ప్రజలను మోసం చేయాలని చూడడం వారి మూర?త్వమే అవుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకువెళ్తుంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్ మాట్లాడుతూ.....బీఆర్ఎస్ పై ప్రజలకు పూర్తి నమ్మకం పోయిందని రజతోత్సవ సభను అడ్డుకోవాల్సిన అవసరం తమకు లేదని కలకొట్ల యాకూబ్ అన్నారు.సభకు జనం వచ్చే పరిస్థితి లేకనే ఆ నిందను కాంగ్రెస్ పార్టీ పై వేయాలని బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని విమర్శించారు.బిఆర్ఎస్ రాజతోత్సవాలు ఎందుకు చేస్తున్నారో ప్రజలు కు చెప్పాలని సూటిగా ప్రశ్నించారు.బీఆర్ఎస్ అబద్ధాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.బీఆర్ఎస్ కమిషన్ ల కోసం టీం వర్క్ చేస్తే,కాంగ్రెస్ అభివృద్ధి కోసం టీం వర్క్ చేస్తుందన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందన్నారు.ఇంకా ప్రజలను మోసం చేయాలని చూడడం వారి మూర?త్వమే అవుతుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ ను రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారని స్పష్టం చేసారు.జిల్లా అభివృద్ధికి 6వేల కోట్లు మంజూరు ఇచ్చారని తెలియజేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అందులో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్లను,మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 లకే గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికి దక్కుతుందన్నారు.వరంగల్ ను మెడికల్,ఎడ్యుకేషన్,స్పోర్ట్స్ హబ్ తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.వరంగల్ లో గత రెండు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు.వరంగల్ దశాబ్దాల కలను సాకారం చేస్తూ కోచ్ ఫ్యాక్టరీ,ఎయిర్పోర్ట్,టెక్స్టైల్ పార్క్,ఓఆర్ఆర్,కూడా మాస్టర్ ప్లాన్ వంటి అనేక కార్యక్రమాలను దశలవారీగా పూర్తి చేస్తూ వస్తున్నామని తెలియజేసారు.బీఆర్ఎస్ పాలనలో అక్రమంగా సంపాదించిన ఆస్తులను ఇప్పుడు సోషల్ మీడియా మీద ఖర్చుపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై విష ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని వాటిని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వెల్లడించారు.



## ఏప్రిల్ 27న ఒయాసిస్ పాఠశాలలో రూబీ జూబ్లీ వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్‌లో గల ఒయాసిస్ పాఠశాలలో వేలాది మంది విద్యార్థులను ఉన్నతులుగా ఉత్తములుగా తీర్చిదిద్దుతూ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 27న ఆదివారం రోజున ఒయాసిస్ పాఠశాలలో రూబీ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఒయాసిస్ విద్యా సంస్థల చైర్మన్ డా.జె.ఎస్. పరంజ్యోతి తెలిపారు.శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐపీయస్ వివి లక్ష్మీనారాయణ,సినీ గేయ రచయిత కె.చంద్రబోస్,కలెక్టర్ డా.సత్యశారద వరంగల్ సీ.పీ సన్ ప్రీత్‌సింగ్ లు అతిథులుగా వివిధ దేశాల నుండి పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,వారి కుటుంబాలు,ఇతర రాష్ట్రాల నుంచి విద్యావేత్తలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

## పహల్గాంలో ఉగ్రదాడి చాలా బాధాకరం..

–ఉగ్రదాడిలో మరణించిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలి,
భర్తలను కోల్పోయిన వారికి భర్త ఉద్యోగం భార్యలకు కల్పించాలి,
పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారి పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 ( ప్రజా గొంతుక ):



కొమ్ములు ప్రవీణ్ రాజ్, తీన్మార్ మల్లన్న టీం జోగులంబ గద్వాల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూమొన్న జరిగిన పహల్గం ఉగ్రదాడి ఘటనపై జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో పర్యా టకులపై టెర్రరిస్టుల దాడి అత్యంత బాధాకరం, ఈ దాడిలో మరణిం చిన వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వాళ్ళ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని మనసారా కోరుకుంటున్నాను. మరియు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఈ దేశంలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరు స్పందించాలి మరియు పార్టీలకు అతీతంగా అందరు కలిసికట్టుగా ఇలాంటి వాటిపై పోరాటం చేయాలన్నారు.పహల్గం ఉగ్రదాడిలో ఉద్యోగస్తుల భర్తల స్థానంలో భార్యలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్యోగం లేని కుటుంబంలో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఆయన అన్నారు.పహల్గం ఉగ్రదాడిలో మరణించిన వారి పిల్లలకు ఉచిత విద్యను అందించాలి అదేవిధంగా ఉగ్రదాడికి గురైన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ కోరడం జరిగింది. అదేవిధంగా దయా గుణముతో కుటుంబీకులను కోల్పోయిన వారికి ఉపాధి అవకాశాలుకల్పించాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు కొమ్ముల ప్రవీణ్ రాజ్ విజ్ఞప్తి చేశారు.



## చిలుకూరు గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం పరిధిలోని చిలుకూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం కోసం ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు ప్రారంభించడం జరిగింది మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర మండల తహసిల్దార్ రాంబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ కృష్ణ పతేపరపు సంగయ్య మువ్వా వెంకయ్య బాబు పులిబండ్ల చిట్టిబాబు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రావిరాల సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు కోట డేవిడ్ సునీల్, జీవరత్నం, సువర్ణ, నందిని, ఆంజనేయులు, రాంబాబు సెక్రటరీ కొండలరావు ఏపిఎం శ్రీనివాసరావు ఏఈఓ సుష్మ ఏవో సాయి దీక్షిత్ షేక్ బాషా దూదేకుల జానీ మొదలగు వారు పాల్గొన్నారు.



## ఆదరణ సేవ ఫౌండేషన్ లా పుట్టినరోజు సందర్భంగా అన్నదానం


ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో లిఆదరణ సేవా ఫౌండేషన్ లొ మధిర సుందరయ్య నగర్ నివాసులైన శ్రీ కంచి పోగు ఆదాం (టీచర్ ) శ్రీమతి కొత్తపల్లి ప్రమీల (టీచర్) కుమార్తె కూతురు చిరంజీవి కంచి పోగు శ్రేష్ట జాస్మిన్ (గిఫ్టీ ) పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన అందరి కి మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు శ్రేష్ట కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

# వివాహ వేడుకలో పాల్గొన్న.

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25( ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో నల్లకుంట కాలనీకి చెందిన శిరిగిరి గౌరిబాయి తిమ్మప్ప కుమారుడు రామకృష్ణ వెడ్స్ దేవిక వివాహ వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, కబీర్ దాస్ నర్సింహులు, జమ్మిచేడు ఆనంద్, మ్యడం రామకృష్ణ, టిఎన్ఆర్ జగదీష్, దడవాయి నర్సింహులు, చేపల చిన్నలు తదితరులు ఉన్నారు.

# మలేరియా ని నిర్మూలిద్దాం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



ఎలిగేడు మండలంలోని ఎలిగేడు సుల్తానాపూర్ దూళికట్ట గ్రామాల్లో శుక్రవారం ప్రపంచం మలేరియా నిర్మలనా దినోత్సవ సందర్భంగా మలేరియా నిర్మూలించడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు మండల వైద్యఆరోగ్య అధికారి డాక్టర్ నిస్సీ క్రిస్టినా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలవకుండా చూడాలని దోమల వృద్ధిని అరికట్టాలని బ్యాక్టీరియా వంటి కీటకల వ్యాధులను నివారించడానికి సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్, హెల్త్ అసిస్టెంట్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల,ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

# అన్ని దానాల కన్నా నీటి దహనం తీర్చడమే గొప్ప విశేషం....

-నీటిని ప్రతి ఒక్కరు వృధా చేయకూడదు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25( ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణి కులకు నీటి దహనం తీరుస్తున్న సత్యసాయి సేవా సమితి చలి వేంద్రం గద్వాల వారి ఆధ్వర్యంలో ఈరోజు 11వ రోజు కొనసాగిస్తున్నాము అని సత్యసాయి సేవ సమితి సభ్యులు తెలిపారు.

# వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే వక్ఫ్ సవరణ బిల్లు

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రజా గొంతుక /మల్యాల




ధార్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం, దాతల యొక్క ఉద్దేశం సక్రమంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తులను సంరక్షించేందుకే సవరణ బిల్లు 2025ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు .బిజెపి మల్యాల మండల శాఖ అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు కన్వీనర్ గా మల్యాల పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ సవరణ చట్టం మండల కార్యశాలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన సంస్థగా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డ్ అధీనంలో దేశంలోని మెట్రో నగరాలు, రాష్ట్ర రాజధానులు పెద్ద పట్టణాలు జిల్లాలలో 39 లక్షల ఎకరాల భూములు ఉంటే ఒక్కో ఎకరానికి కనీసం 500 రూపాయల ఆదాయం కూడా రాకపోవడం దాతలు సూచించినట్టుగా వృద్ధాలయాలు వైద్యాలయాలు విద్యాలయాలు అల్లా హ్ ఆలయాలు , స్త్రీ సంరక్షణ లాంటి ధర్మ కార్యాలకు కాకుండా ఫైవ్ స్టార్ హోటళ్లు , షాపింగ్ మాల్స్ లాంటి వాటికి ఉపయోగించడం వాటి నుండి కూడా నామ మాత్రపు కిరాయి తీసుకుంటూ అవినీతికి పాల్పడటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ నడిబొడ్డు న చార్మినార్ పక్కనే ఉన్న పత్తర్ ఘట్టీ లో వక్ఫ్ బోర్డు కు 900 దుకాణాల సముదాయం ఉంటే ఒక్కో దుకాణానికి ఐదు నుంచి పది లక్షల కిరాయి అక్కడి మార్కెట్లో నడుస్తూ ఉంటే వక్ఫ్ బోర్డు కు మాత్రం 600 నుంచి ?1000 కిరాయి రావడం వక్ఫ్ బోర్డులో వేళ్లూనుకున్న అవినీతికి తార్కాణం అన్నారు.2005 - 2006 వ సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ , జాయింట్ పార్లమెంటరీ కమిటీ లు వక్ఫ్ బోర్డుల పరిపాలనలో పారదర్శకత, రికార్డుల డిజిటలైజేషన్, ఆస్తుల సమీక్ష, ముతావలీల పరిపాలనకు మార్గదర్శకాలు, బోర్డులో పరిపాలన అధికారులకు ముస్లింలలోని అహమ్మదీయ మహమ్మదీయ దావూదీ, బొహ్రా, పాస్మండా వంటి అన్ని వర్గాలకు మహిళలకు సముచిత స్థానం కల్పించాలని సూచించారని వాటన్నిటినీ వత్తు సవరణ చట్టంలో క్రోడీకరించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు గమనిస్తే మంచిదని సింగిరెడ్డి కృష్ణారెడ్డి సూచించారు. మజీద్ కమిటీ లు, దర్గా కమిటీ లు, ఈద్గా కమిటీ లు వంటి వాటిలో ప్రభుత్వ జోక్యం ఉండదని వాటిని ముస్లిం పెద్దలు బేషుగ్గా నిర్వహించు కునేలా ప్రభుత్వ రక్షణ ఉంటుందని ఇట్టి విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ కమ్యూనిస్టు మజ్లిస్ సంస్థలు ఇంతకు ముందు సీ ఏ ఏ చట్ట సవరణ సమయంలో ముస్లింలు పౌరసత్వం కోల్పోతారని దుష్ప్రచారం చేశారని సి ఏ ఏ తో పౌరసత్వం కోల్పోయిన ఒక్క భారతీయ ముస్లింను కాంగ్రెస్ నాయకులు చూపించాలని ఆయన సవాల్ విసిరారు.అలాగే వక్ఫ్ చట్టం గురించి కూడా కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. పొన్నం సాయి కుమార్ గౌడ్. సాయి కిరణ్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నులుగొండ సురేష్.కిల్లేటి రమేష్.కొడిదిల రాజయ్య. గడ్డం నడిపి మల్లేశం. రమ. కోన శ్రీనివాస్. పిల్లి రాజశేఖర్. మల్లేశం యాదవ్. గుండేటి గంగారం.కిషన్. నీలం రవి. తిరుపతి. సందీప్. మారుతి. ఆనందం. శ్రీధర్ గౌడ్. సంఘ శంకర్. గోవర్ధన్ రెడ్డి. చిన్న మల్లేశం. రాజకుమార్. అనంత రెడ్డి. జీవన్ రెడ్డి. రాజేశం. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# జిల్లాలో ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి

డిఇఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-




జిల్లాలో టి.ఓ.యస్.యస్ ఓపెన్ స్కూల్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి ఓపెన్ స్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థుల పరీక్షలకు జిల్లాలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నాలుగు పరీక్షా కేంద్రాలలో మొత్తం 380 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని డీఈవో తెలిపారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరిగిన పరీక్షలకు 4 పరీక్షా కేంద్రాలలో 804 మంది విద్యార్థులు హాజరయ్యారని డీఈవో తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా పరీక్షలు వహించడం జరిగిందని తెలిపారు.పరీక్షల నిర్వహణను జిల్లా ఓపెన్ స్కూల్ అధికారి శివ ప్రసాద్ పర్యవేక్షణ చేశారు.

# పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి



ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని వినాయక నగర్ యుపిహెచ్సి ఏఎన్ఎం వి.మంగ అన్నారు.అంతర్జాతీయ మలేరియా డే సందర్భంగా శుక్రవారం వాజ్పేయి నగర్ లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా జబ్బు హాని కలిగించే ఆడ అనాఫిలిస్ దోమలు ఇంటి పరిసరాల్లోని నీటి స్థావరాల్లో పెరిగి రాత్రి పూట కుట్టడం వల్ల వస్తుందని తెలిపారు. కావునా ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒకసారి పూల కుండీలు,టైర్లు, వినియోగించని చిన్న చిన్న పాత్రల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. భారత్‌ను మలేరియా రహిత దేశంగా చేసేందుకు అంతా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జ్యోతి,ఝాన్సీ,స్వరూప,సరిత, యాకలక్ష్మి, అంగన్వాడి ఆయా మంగమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గురుదేవ్ విద్యాలయం లో ఆవిష్కార్ వేసవి శిక్షణా శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయం లో ఆవిష్కార్ వేసవి శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణా ఆర్చరీ అసోసియేషన్ ట్రెజరర్,మార్గదర్శకుడు పుట్ట శంకరయ్య,కోచ్కె.నాగేంద్రబాబు(హైదరాబాద్), టేబుల్ టెన్నిస్ మార్గదర్శకులు ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ వి.వి.ఎన్ మూర్తి,కోచ్ కుమారి జి.సిరి,భవిష్య మెడికల్ అకాడమీ సంస్థాపకుడు రామిరెడ్డి,నేషనల్ వాలీబాల్ కోచ్ పి సుధాకర్,ఖో ఖో కోచ్ ఐ.రాజ్ కుమార్,ఫ్లూట్ విద్వాంసుడు ఎల్లమందల రామకృష్ణ,ఫిజికల్ డైరెక్టర్స్ పెద్దలు ఈ కార్యక్రమానికి విచ్చేసారు.తెలంగాణా ఆర్చరీ అసోసియేషన్ ట్రెజరర్,మార్గదర్శకుడు పుట్ట శంకరయ్య,ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ వి.వి.ఎన్ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.టేబుల్ టెన్నిస్ జాతీయ స్థాయి క్రీడాకారుడు, చలపతి పుత్రుడు అయిన జ్వలిత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్కరించి, అభినందించారు.ఆర్చరీ మార్గదర్శకుడు పుట్టా శంకరయ్య మాట్లాడుతూ వైజాగ్ లో అత్యవసర సమావేశం ఉన్నను ఆర్చరీ పట్ల మన గురుదేవ్ విద్యాలయంలో చూపిస్తున్న శ్రద్ధకు ప్రేరితులై వచ్చానని తెలిపారు. మారుమూల ప్రాంతాలలో రూట్స్ ఉంటాయని కానీ పట్టణాలలో వనరులు ఎక్కువగా ఉండటం వల్ల మారుమూల ప్రాంతాలలో వారు క్రీడలలో రాణించలేక పోతున్నారని తెలిపారు.కానీ నిరంతర కృషి వల్ల ఏదైనా సాధ్యమే అని ఫలితం తప్పక లభిస్తుందని తెలిపారు. ఇదేవిధంగా గురుదేవ్ స్కూల్లో ఈ క్రీడా స్ఫూర్తిని మూడు సంవత్సరాల పాటు కొనసాగించి 30 మందితో టీం ను తయారుచేయమని ప్రోత్సహించారు.అలా తయారుచేస్తే జాతీయస్థాయి క్రీడాకారులతో గురుదేవ్ స్కూల్ ని విజిట్ చేసేలా చేస్తానని తెలిపారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు చక్కని సమాధానాలు ఇచ్చారు. ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ వి.వి.ఎన్ మూర్తి మాట్లాడుతూ గురుదేవ్ స్కూల్ కి రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని కేవలం చదువులు, ర్యాంకులు మాత్రమే చూస్తున్నటువంటి ప్రస్తుత కార్పొరేట్ విద్యా వ్యవస్థలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేలా తీసుకున్న ఈ నిర్ణయం ఈ విధంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.ఈ పాఠశాల నుండి తప్పకుండా టేబుల్ టెన్నిస్ లో జాతీయస్థాయికి తీసుకు వెళ్లే లాగా క్రీడాకారులను తయారు చేస్తామని హామీ ఇచ్చారు.ఖమ్మం జిల్లా భవిష్య మెడికల్ అకాడమీ సంస్థాపకుడు రామిరెడ్డి మాట్లాడుతూ ఆవిష్కార్ సమ్మర్ క్యాంపు పిల్లలలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా గురుదేవ్ స్కూల్ తీసుకున్న ఈ నిర్ణయం ఇంకో పది మందికి ప్రేరణ కలిగిస్తుందని ఇది ఎంతో సంతోషాన్ని ఇచ్చే అంశమని తెలియజేశారు.తరువాత ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి. ప్రసాద్ మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి ఇంతమంది పెద్దలు వచ్చి , తమ విలువైన సమయాన్ని కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆవిష్కార్ సమ్మర్ క్యాంప్ ఇకపై ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని , అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి.సుబ్రహ్మణ్యం,జి.శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం విద్యార్థినీవిద్యార్థులు.తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి తో అభివృద్ధి సాధించాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా గొంతుక):




మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాజ్ కుమార్ ఫౌండేషన్ నిర్వాహకురాలు రత్నకుమారి తెలిపారు. రాజ్ కుమార్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గట్టు మండలం బోయలగూడెం గ్రామంలో కుట్టుశిక్షణకేంద్రాన్నిప్రారంభించారు.మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలపై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రత్నకుమారి మాట్లాడుతూ 45 రోజులపాటు 30 మంది మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్, బ్యూటీషియన్ కోర్సుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ ఎవరు..?..జాతీయ అధ్యక్షుడు ఎవరు..?

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంట్ల సునీల్  ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :



ఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ ఎవరు..?..జాతీయ అధ్యక్షుడు ఎవరు..? అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంట్ల సునీల్ ప్రశ్నించారు. కేటీఆర్ దమ్ముంటే రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పదవి తెచ్చుకో అని ఫైర్ అయ్యారు.రేవంత్ రెడ్డి లాగ పీసీసి అధ్యక్షుడు అయిన రెండు సంవత్సరాలలో ముఖ్యమంత్రివి కావాలన్నారు. బీఆర్ఎస్, కేటీఆర్‌ను తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు, ఇప్పుడు పీసీసీ అధ్యక్షులు బీసీలే అన్నారు. దమ్ముంటే తమ పార్టీలో బీసీని లేదా ఎస్సీని రాష్ట్ర అధ్యక్షుడిని చేయండి...? అని ఆయన ప్రశ్నించారు.బీఆర్ఎస్ లాగ విలాసాలకు హెలికాప్టర్ వాడే అలవాటు కాంగ్రెస్ కు లేదని.. తమలాగా సొంత హెలికాప్టర్ కాంగ్రెస్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంట్ల సునీల్ అన్నారు. "రెండు మూడు ప్రోగ్రామ్స్ ఉంటే ఆర్థిక భారం పడకుండా హెలికాప్టర్ వాడుతున్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ అని పెడుతున్నారు. బీఆర్ఎస్ రజతోత్సవాలా? టీఆర్ఎస్ రజతోత్సవాలా? బీఆర్ఎస్ పుట్టి 3ఏళ్లు, టీఆర్ఎస్ కనుమరుగై మూడు ఏళ్లు. దేని రజతోత్సవాలో చెప్పాలి. బీఆర్ఎస్ జనతా గ్యారేజ్ సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు వస్తున్నారు అని కేటీఆర్ అంటున్నారు. జనతా గ్యారేజ్ లో ఓనర్ కొడుకు విలన్. మీ జనతా గ్యారేజ్ లో కేటిఆర్ నువ్వు విలన్ అన్నట్లా..? కేసీఆర్ పిలుపు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు అంటున్నారు. ఇప్పటికే కేటిఆర్, హరీష్ రావు, కవితలు ప్రజలకు కథలు చెప్తున్నారు. కేసీఆర్ బయటకు వచ్చి పిట్ట కథలు చెప్తారా?" అని ఆయన ప్రశ్నించారు. సభ కోసం 300 కోట్లు ఖర్చు పెట్టి జనాన్ని తరలిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంట్ల సునీల్ ఆరోపించారు. చేయి గుర్తుకు వ్యతిరేకంగా గులాబీ కాడకు కమలం పువ్వు అంటుపెట్టారని.. సన్న బియ్యం తెలంగాణలో ఇస్తుంటే.. ఏపీలో కూటమి ప్రభుత్వం ఎందుకు ఇవ్వట్లేదో బీజేపీ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీ కోసమే బ్రతుకుతున్నదని.. మళ్ళీ ఎన్డీయేలకు పోవాలని కేటిఆర్ చంద్రబాబుకు బిస్కెట్లు వేస్తున్నడని ఆయన విమర్శించారు.

# ఉగ్రవాదులది దేశ సమైక్యతను దెబ్బతీసే కుట్ర

ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మానవాహారంతో నిరసన..మృతులకు నివాళి
ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 25/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(కొత్తగూడెం ) పెహల్గాంలో జరిగిన పాక్ ప్రేరేపిత ఉగ్రదాడి భారతదేశ సమగ్రత, సమైక్యతను, మత సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రని, ఈ కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి అన్నారు. పెహల్గాంలో యాత్రికులపై జరుగిన టెర్రరిస్టుల దాడికి నిరసనగా, మృతులకు నివాళులర్పిస్తూ కొత్తగూడెం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ సెంటర్లో మానవాహారం నిర్మించి మృతులకు నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ము-కాశ్మీర్ భారత భూభాగంలో అంతర్భాగమేనని, ఎప్పటికీ దేశం నుంచి వేరుచేయలేరన్నారు. కాశ్మీర్ సమస్యను ఆసరాగా చేసుకుని పాక్ ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడులకు తెగబడటం దుర్మార్గమన్నారు. పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమని అన్నారు. నాడు బ్రిటిష్ దొరలను దేశంనుంచి వెళ్లగొట్టేందుకు కులమతాలకతీతంగా పోరాటం చేశామని, నేడు ఉగ్రవాదులను తరిమేందుకు పోరాడదామని, దేశ సమైక్యతకు పాటుపడదామని పిలిపునిచ్చారు. ఉగ్రవాదానికి మతం రంగు పులిమి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే వారి ఆకాంక్షను నెరవేరనివ్వబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ ఉమర్ ఫరూక్, అబ్దుల్ రబ్, ఎండి షరీఫ్, ఎండి అబిద్, అమీర్ ఖాద్రి, జావేద్, ఎండి అయూబ్, అన్వర్, బాబు జానీ తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఐపిఎస్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను తెలుసుకుని తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే వ్యక్తులను గుర్తించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,సిఐ సత్యనారాయణ,ఎస్సై శ్రీనివాసరెడ్డి.సిబ్బంది పాల్గొన్నారు.

# చలో వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

సింగిల్ విండో చైర్మన్ జబ్బు నర్సయ్య యాదవ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



చలో వరంగల్ రజతోత్సవ సభను ఘనవంతంగా నిర్వహించుకోవాలని సింగిల్ విండో చైర్మన్ జబ్బు నర్సయ్య యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. రేపు ఉదయం 7 గంటలకు బల్మూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండాను ఎగురవేయాలని సూచించారు. అనంతరం వారంతా వరంగల్ సభకు సమిష్టిగా బయలుదేరాలని ఆయన తెలిపారు. ఈ సభ ద్వారా పార్టీ బలాన్ని ప్రజలముందు చాటాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# ఉన్మాదం నశించాలి.... మానవత్వం ప్రణమిల్లాలి

క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 25 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( రామవరం) జమ్మూ కాశ్మీర్ లో ని పహల్గాం లో టూరిస్టుల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం దారుణం చాలా బాధాకరమైన విషయం .ఇలాంటి దారుణానికి కులం మతం తో ఎలాంటి సంబంధం లేదని, ఇలాంటి దుర్మార్గులను కఠినం గా శిక్షించాలి రుద్రంపూర్ ముస్లిం పెద్దలు అన్నారు శుక్రవారం చుంచు పల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ లోని మస్జిద్ ఎ ఖుబా ప్రత్యేక ప్రార్థన అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ.....చేతల ద్వారా, చూపుల ద్వారా, ఆలోచన ద్వారా, ఎవరికైనా నష్టం కష్టం కలిగిస్తే మీరు విశ్వాసులే కారు అని ధర్మం చెప్తుందని,ద్వేషించే వారిని ప్రేమించమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని,మంచి చెడు ఒకటి కాదు  అని చెడును అతి శ్రేష్ఠమైన మంచి ద్వారా తొలగించు, నీ ప్రాణ శత్రువు సైతం నీ ప్రాణ స్నేహితులు అయిపోవడం మీరు గమనిస్తారు అని ఖురాన్ బోధిస్తుందన్నారు,అమాయకులను చంపమని ఇస్లాం ఏనాడూ ప్రోత్సాహించదని అన్నారు.ప్రతి మతం మంచిని మానవత్వాన్ని చాటి చెప్పుతుంది.ముక్కు పచ్చలారని నవ వధువుతో పాటు అమాయకులైన వారిని పొట్టన పెట్టుకున్న దుర్మార్గులను కఠినం గా శిక్షించాలి.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మేరుగైన వైద్యం అందించాలి,అంతేకాకుండా ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని , ఉగ్రవాదులతో పోరాడి మరణించిన కాశ్మీర్ యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు,స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలికి కులమతాల మధ్య శాంతి సామరస్యం కోసం, కృషి చేయాలని ఉగ్రవాదానికి మతానికి ఎలాంటి సంబంధం ఉండదు. ఇలాంటి సంఘటనలను మానవతా వాదులందరు ఖండించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మసీదు ప్రెసిడెంట్ అజీజ్ ఖాన్, ఐ ఎన్ టి సి  కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మొహమ్మద్ రఫీ, మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్, షేక్ సోను భాయ్, మదర్ సాబ్, రహీం, మునవర్, షాహిద్, అజార్, రహీం, ఆలం, షమీమ్, సలీం, తాజ్, షమీముల్లా తదితరులున్నారు

# వరంగల్లో జరిగే రజితోత్సవ బహిరంగ సభను జయప్రదం చెయ్యండి.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వరంగల్లో జరిగే రజితోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ కోరారు.కెసిఆర్ పార్టీ పెట్టి 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా రజితోత్సవ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. 9 సంవత్సరాలో కెసిఆర్ చేసిన పనులు గుర్తు చేసుకుంటూ,రైతులు కరెంటు లేక నీరు లేక పంటలు పండక అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునేవారు అటువంటి సమయంలో 24 గంటలు కరెంటు ఇచ్చి రైతు బంధు ఎకరానికి 10 వేలు చొప్పున 67 లక్షల రైతులకు కోటి 50 ఎకరాల భూమికి 60 వేల కోట్ల రూపాయలు ఇచ్చి రైతు ఆత్మ బంధువుగా రైతు కళ్ళలో కెసిఆర్ ఆనందాన్ని చూశాడు.ఈనాడు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు పంట లేక గిట్టుబాటు ధర లేక నిరాశ నిస్పృహలతో జీవిస్తున్నారు.ఆసరా ఫెన్సన్లు ఇచ్చి బడుగు బలహీన వర్గాల వారిని ఆదుకున్నాడు.ఇంటింటికీ నీళ్లు ఇచ్చి నీటి సమస్యను తీర్చాడు రాష్ట్రంలో డాక్టర్ లను పెంచుటకు 26 మెడికల్ కళాశాలలు కట్టించారు.తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది.దేశంలో తెలంగాణ అభివృద్ధి లో మొదటి స్థానంలో ఉండేది కెసిఆర్ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయరు మన రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తిరిగి బి.ఆర్.యస్ ప్రభుత్వం రావాలని మనందరం కోరుకుంటూ  మీటింగుకు తరలిరావలని దొడ్డి తాతారావు కోరారు.



# 27న 'మాడల్' ప్రవేశ పరీక్ష

డిఇఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-

తెలంగాణ మాడల్ స్కూల్స్‌లో సీట్ల భర్తీకి ఈ నెల 27వ తేదీ ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్‌టికెట్లను ్‌ఃవశ్రీఖఅర్శుఖుఎం.ఎన్ట్స్ర.ప్రశీఇ.అఆ% వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని డీఈఓ పేర్కొన్నారు. 27న ఉదయం 10 గంటల నుంచి12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకు, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతుల్లో ప్రవేశాలకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వెల్దండ మోడల్ స్కూల్, కోడేరు మోడల్ స్కూల్ లోనే పరీక్ష కేంద్రాలను జరిగిందని తెలిపారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షల సమయం కంటే అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని డిఇఓ తెలిపారు.

# భారతీయా ఎక్తా ర్యాలీ

మహమ్మదాబాద్ ఏప్రిల్ 25
ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం శుక్రవారం నాడు భారతీయా ఎక్తా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ లో హిందూ, ముస్లిం యువకులు పెద్ద మొత్తము లో పాల్గొని "భారత్ మాతాకీ జై".వందేమాతరం. హిందూస్తాన్ జిందాబాద్. పాకిస్తాన్ ముర్దా బాద్ నినాదాలతో ర్యాలీ శీశారుశాంతి రంగ్య మాట్లాడుతూ జె %ఽ% కె పహాల్ గాం లోని జైసారిన్‌జరిగిన ఉగ్రా దాడిని ముక్తాకంఠం తో కండిస్తూ భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కేంద్ర. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎస్ ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దేశం మన కుటుంబం కోసం మాత్రమే ఆలోచించాలి సోషల్ మీడియాలో ఇతర దేశస్తులకు మద్దతుగా ఎలాంటి పోస్టులు పెట్టకూడదు మీకు తెలిసిన వారు ఎవరైనా భారత దేశం గూర్చి తక్కువ చేసి మాట్లాడిన ఊరుకోవొద్దు అని అన్నారు.మహమ్మదాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఎల్లప్పుడు ఇలాగే భారతీయులుగా ఉండాలని. మనమంతా ఒకే కుటుంబం అనే భావనతో నడుచుకోవాలి అని ఉగ్రా దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు రెండూ నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు మున నరసింహ. జిల్లా నాయకులు కృష్ణ. కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ శాంతి రంగ్య. జునెద్. ఆఫ్సార్. కాశినాథ్. జయవర్ధన్ రెడ్డి. రాజు. తిరుపతి. భీమ్ శంకర్. హరి తదితరులు పాల్గొన్నారు



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు ఏప్రిల్ 25,

పటాన్‌చెరులో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్, పటాన్‌చెరు పట్టణ పరిధిలోని వివిధ కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పటాన్‌చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మరియు బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ కూడా పాల్గొని, అభివృద్ధి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ విజయ్ , మాజీ ఎంపీపీ శ్రీ యాదగిరి , శ్రీధర్ , పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ రద్దుకై...ఉద్యమిద్దాం దత్తు నాయక్

మేడే అమరవీరుల స్ఫూర్తితో... కార్మిక రక్షణకై కలిసి పోరాడుదాం దత్తు నాయక్ సిఐటియుసి జిల్లా కార్యదర్శి
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మేడే అమరవీరుల స్ఫూర్తితో .4 లేబర్ కోడ్ ల రద్దుకై ఉద్యమిద్దాం కార్మిక రక్షణకై కలిసి పోరాడుదాం. బి. దత్తు నాయక్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేడే అమరవీరుల స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లపై ఉద్యమిద్దాం కార్మిక చట్టాలను పరిరక్షించుకుందాం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్ తుక్కుగూడ కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. 139 వ మే డే వాల్ పోస్టర్లను ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి దేవేంద్ర గౌడ్, కే రాజు, ఆటో యూనియన్ నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా బి.దత్తు నాయక్ మాట్లాడుతూ మేడే ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే గొప్ప కార్మిక పండుగ అని వాడవాడల అన్ని గ్రామాలు మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించే కార్మిక వర్గం పోరాట చైతన్యాన్ని ప్రదర్శించాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా మేడే స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.139 వ మే డే ను జిల్లాలో అన్ని ప్రాంతాలలో నిర్వహించాలని ఏఐటీయూసీ నాయకత్వానికి కార్యకర్తలకు కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా తుక్కుగూడ పట్టణంలో వేలాది మంది కార్మికులు నివాసం అంటూ ఫ్యాబ్ సిటీ, హార్డ్వేర్ పార్క్, ఐడియల్ మంకాల, మహేశ్వరం పారిశ్రామిక ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్నారు వారికి ఈఎస్ఐ హాస్పిటల్ లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని వెంటనే మే డే స్ఫూర్తితో కార్మికులకు వైద్య సౌకర్యం ఈఎస్ఐ హాస్పిటల్లో తుక్కుగూడ కేంద్రంలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ప్రభుత్వానికి పోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పి దేవేంద్ర గౌడ్ కే రాజు న్. యాదగిరి,భాను సురేష్ లాలు నరసింహ ఆటో యూనియన్ కార్మికులు ఇతర నాయకులు పాల్గొన్నారు.అభినందనలతో....బి.దత్తు నాయక్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి

# పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు కరువు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు





ఎలిగేడు మండల కేంద్రంలో ని వినియోగదారులకు అందుతున్న సేవలు గురించి పట్టించుకునే నాధుడే లేదు. ఇండియన్ ఆయిల్ హెచ్ పి ప్రధానంగా బంకుల నిర్వాహకులు సౌకర్యాలు కల్పిస్తామనే అంగీకారంతో అనుమతులు పొందిన యజమానులు ఆ తర్వాత అవి ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదు బంకు యజమానులు ప్రశ్నిస్తే మీరేం చేస్తారు లే అని వినియోగదారులను దబాయించిన సంఘటనలు మండల కేంద్రంలో తరచూ చేసుకుంటున్నాయి వినియోగదారుల నిస్సయ స్థితిలో వెనుగు తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్రోల్ బంకులు ఆర్ అండ్ బి ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేయగా వీటిలో కనీస సౌకర్యాలు కల్పించడానికి నిర్వహణ వ్యయం కింద వినియోగదారుల నుంచి రూ0.4 రూ0.6 వసూలు చేస్తున్నారు ఒక పెట్రోల్ బంకులో ఒక రోజు సగటు పదివేల పదివేల లీటర్ల ఇంధనం విక్రయిస్తే సుమారు రూ600 ఆదాయం వస్తుంది అంటే నెలకు సుమారు 18000 వేలు అని గణాంకాలు చెబుతున్నాయి. ఈ డబ్బులతో టాయిలెట్స్ మంచినీరు ఇతర సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత పెట్రోల్ బంకుల పైనే ఉంది, కానీ మరుగుదొడ్లు కు తాళాలు వేసి ఉండడం గాలి నింపే యంత్రాలు నిరుపయోగంగా మారాయి,పెట్రోల్ బంకులు జనినివాసలకు కొన్ని మీటర్ల దూరంలో ఉండవలసిన కనీస నిబంధనలు పాటించడం లేదని జనినివాసాలకు కూత దూరంలోనే బంకులు ఏర్పాటు చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు.కనీస నిబంధనలు పాటించని పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవలసిన, సివిల్ సప్లై అధికారులు, తూనిక కొలతల శాఖ అధికారులు నిర్వహణ దోపిడి కానరాకపోవడం విచారకరకమని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పెట్రోల్ డీజిల్ పరిమాణాలు పాటించకపోవునా, వసతులు కల్పించకపోయిన వీరికి సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి తమకు అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేసిన ఫోన్ నెంబర్లు కనుచని కలిసిన అధికారులు పెద్దగా స్పందించడం లేదని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బంకుల నిర్వాహకులు అందించే సేవలను నిత్యం పర్యవేంచాల్సిన అధికారులు ఎక్కడ తనిఖీలు కూడా చేయడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పై విషయమై డిఎస్ఓ వివరణ కోరగా పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోయినా నిబంధనలకు విరుద్ధంగా బంకులు నడిపిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.....

# జిల్లెలగూడలో బైక్ ఇంజన్ క్లినిక్ సెంటర్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో "శ్రీకృష్ణ ఇంజన్ క్లినిక్ సెంటర్" ను మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు ఈ సందర్భంగా వారిలో కొందరు వృత్తి పరంగా వివిధ కారణాలతో గాయపడిన ఇద్దరికి 25,000/- (50,000)రూపాయల చొప్పున ఆర్థికసాయం అందజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ యాదవ్ , మేకల రవీందర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల భరత్, జంగయ్య యాదవ్, నరసింహ, అధ్యక్షులు నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులు అర్పించిన శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన వారికి నివాళిగా ఈరోజు తుక్కుగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కొవ్వొత్తుల ర్యాలీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, కాంటెకర్ మధుమోహన్, రాజామోని రాజు ముదిరాజ్, జపాల సుధాకర్, బోధ యాదగిరి రెడ్డి, బాకీ విలాస్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, తలారి శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, దొంత్ర మోని రాజు, శ్రీధర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్, గొరిగె దేవేందర్, జంగయ్య, బాల్ రాజ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

యువ నేత శరత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులు
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన... యువ నాయకుడు.. ప్రజా సేవకుడు... నిరుపేదలకు ఆపన్న హస్తం... అన్నా నీ పిలిస్తే పలికే వ్యక్తి... శరత్ రెడ్డికి.. అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అలాగే గ్రామ ప్రజలు యువకులు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది





# కుర్తివాడలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాగొంతుక (పాపన్నపేట, 25 ఏప్రిల్)

పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడలో వరి ధాన్యం కేంద్రం శుక్రవారం మండల వ్యవసాయ విస్తరణ అధికారి రజిత ప్రారంభించారు. కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులను కోరారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది వెంకటేశం, రైతు నాయకులు శ్రీధర్, రామా గౌడ్, కొన్యాల సంజీవరెడ్డి, వడ్డేపల్లి సంజీవరెడ్డి, రాజేందర్, మోహన్ రావు, జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతిచట్టంపైఅవగాహనసదస్సు

రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ
అందరికీ కనబడేలా భూముల వివరాలు అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్





నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పత్తి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు.కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలే కపోయామని అన్నారు.ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక .. ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు.కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు.ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు.రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్, ఆర్డిఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బతో మహిళ మృతి

వలిగొండ :ఏప్రిల్ 25: ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం. గ్రామానికి చెందిన నకిరేకంటి సుగుణమ్మ భర్త బాల నరసింహ శుక్రవారం. ఉదయం ఉపాధిహామీ పనికి వెళ్లి ఇంటి వద్దకు రాగా తీవ్ర జ్వరంతో కింద పడిపోయి వడదెబ్బతో మృతి చెందారు దయచేసి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు

# పౌష్టికాహారంతీసుకుంటేనేసంపూర్ణఆరోగ్యం

చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి. ప్రభుత్వ ఔషధాలను అర్హులకు అందించాలి.
శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి.. ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్





ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శుక్రవారం సభలో కలెక్టర్ మాట్లాడారు. రూ.40 వేల విలువైన 54 రకాల వైద్య పరీక్షలను ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఉచితంగా అందిస్తున్నామనిమహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని.. ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్, ట్యూమర్ వంటి ప్రమాదకర వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స పొందితే నయం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు వైద్య సహాయం ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ పొందవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఇల్లందకుంటలో ఏడుగురు చిన్నారులు తక్కువ ఎత్తుతో, 9 మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిపారు.అబా కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రైవేటు కంటే నాణ్యమైన ఔషధాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని.. వీటిని అర్హులకు చేరవేయాలని వైద్య సిబ్బందిని, ఆశ వర్కర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరం వద్దకు వెళ్లి కలెక్టర్ పలు వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఎంహెచ్ఓ వెంకటరమణ, పర్వీన్, తహసీల్దార్ రాణి , అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా గ్రేస్ టెంపుల్ చర్చి వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 25)సూర్యాపేట :




జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల గ్రేస్ టెంపుల్ చర్చ్ 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ వార్షికోత్సవ వేడుకలు నేటితో ముగియనున్నాయి.ఈ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా గ్రేస్ టెంపుల్ చర్చ్ లో ప్రతి రోజు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహిస్తున్నారు.శుక్రవారం ప్రత్యేక వర్ధమానికులు పాస్టర్ రెవ.డా.కెఎస్ సిన్హా ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.సర్వ మానవాళి శ్రేయస్సును ఏసుక్రీస్తు ప్రభువు కోరుకున్నారని అన్నారు.చర్చిని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ టెంపుల్ ఫౌండర్ అపో పి.ఏసురత్నం, ప్రెసిడెంట్ రెవ.డా.పి.సామ్యెల్ కిరణ్, సేవకులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 25 కొండమల్లేపల్లి.

మండల పరిధిలోని కొలుముంతల పహాడ్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి దశరథం-రమణమ్మల కుమార్తె అశ్విని- శ్రీనివాసుల వివాహ నిశ్చితార్థం (ఎంగేజ్మెంట్) కార్యక్రమాన్ని దేవరకొండ రోడ్డు లోని జనప్రియ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ ధూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల పరిధిలోని పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మాదుగుల యాదగిరి ,మాజీ ఎంపిటిసి రామావత్ రాణి రాజు నాయక్, ఏరుకొండ రాము, తోటపల్లి కిరణ్, నెల్లికంటే దామోదర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, గణపురం రాంబాబు ,బొడ్డుపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థలతో ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు..

మున్సిపాలిటీ అధికారులు దీనిపై చర్య తీసుకోవాలి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పదుల సంఖ్యలో చికెన్ కేంద్రలు ఉండగా ప్రతి రోజు సాయంత్రం వేళలో చికెన్ వ్యర్థలతో వాహనం ప్రధానదారుల గుండా వెళ్లడం దాని వెనక వెళ్లాలంటే వాహనదారులకు, పాదాచారులకు దుర్గంధం భరించలేక పోతున్నారు. మున్సిపల్ అధికారులు ఈ సమస్యను గుర్తించి ఈ వాహనం వెళ్లే సమయం మార్పు చేయాలనీ లేనిపక్షంలో బంద్ చేయగలరని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# ఎండి ఖయ్యుం పాషా కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ కోర్ట్ బారాసోసియేషన్ అత్యధిక మెజార్టీతో ఎన్నికలలో కార్యవర్గ సభ్యులు ఎన్నికైన ఎండి ఖయ్యుం పాషా నీ సన్మానం చేసిన చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు మరెన్నో పదవులు అవరోహించాలని ఈ సందర్భంగా కోరారు. మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్,దండా అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం,మాజీ ఉపసర్పంచ్ అన్నెమోని గోవిందు,ఉష్కాగులరమేష్, మోగుదాల రాకేష్,బత్తుల వికాస్ తదితరులు పాల్గొన్నారు



# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలుకల్పించేందుకు...

రాజీవ్ యువ వికాసం పథకంలో ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా, త్వరితగతిన నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25( ప్రజా గొంతుక):



శుక్రవారం ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్‌లో రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రత్యేక డిసిసి బ్యాంకుల సమావేశం, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్.ఆర్.ఎస్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6,000 కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఇప్పటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల నుండి 25,500 దరఖాస్తులు అందాయని, వాటిలో 8000 దరఖాస్తులను సెక్టర్ల వారీగా పారదర్శకంగా స్క్రూటీని చేయాలన్నారు.ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా అధికారులు ఆధార్, ఆదాయం , కుల ధృవీకరణ పత్రాలతో పాటు అర్హత ప్రమాణాలను క్షుణ్ణంగా పాటించాలని సూచించారు. దరఖాస్తులను డౌన్ లోడ్ చేసి, కార్పొరేషన్ వారీగా,బ్యాంకులు శాఖల వారీగా వర్గీకరించి సోమవారంలోగా సంబంధిత బ్యాంకు మేనేజర్లకు సమర్పించాలని ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకు మేనేజర్లకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారంలోగా అర్హత నివేదికను అందజేయాలని ఆదేశించినారు. జిల్లా స్థాయిలో దరఖాస్తుల పరిశీలన 28 మే వరకు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశామని, ఈ కమిటీలు ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హత ఉన్నవారిని మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనుల లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతిపై మండలాల వారీగా సమీక్షించిన కలెక్టర్,ప్రతి మండలంలో గ్రౌండింగ్, బేస్‌మెంట్,మార్క్ అవుట్, రీ వెరిఫికేషన్,పూర్తి వివరాలు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.మంజూరైన ఇండ్లలో 10 శాతం ఇండ్లకు బేస్‌మెంట్ పనులు ఒక వారం లోపే పూర్తయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం మొదలయ్యేలోగా మంజూరు ప్రక్రియ పూర్తి చేసి,నిర్మాణ పనులు వేగంగా ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల జాబితా తీసుకుని,అర్హతను పరిశీలించి, నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి,ఇండ్ల నిర్మాణాన్ని పంచాయతీ కార్యదర్శితో సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.నిర్మాణ దశలను బట్టి దశలవారీగా లబ్ధిదారులకు ప్రతి సోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు.ఏప్రిల్ 30 లోపు ఫీల్డ్ వెరిఫికేషన్‌ను పూర్తిచేసి,అర్హులైన వారినే తుది జాబితాలో ఎంపిక చేయాలని ఆదేశించారు.నిరుపేద అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అధికారులను ఆదేశించారు.ఎల్.ఆర్.ఎస్ కొరకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు,ఇంచార్జ్ ఎల్డీయం శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థ పత్రిక ప్రకటన విద్యుత్ అంతరాయం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం ఏప్రిల్ 25,




విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి రేపు (శనివారం,26-04-2025) సుమర్ యాక్షన్ లో భాగంగా కొత్త లైన్ పనులు,కొత్త సర్వీస్ రిలీజ్, చెట్లు కొమ్మలు కొట్టడం జరుగును. ఈ కారణంగా ఉదయం 9:00 గంటల నుండి 12:00 గంటల వరకు (మొత్తం 3 గంటలు) 33/11 కె.వి. ఉస్మాన్ నగర్ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే ఉస్మాన్నగర్ ఫీడర్, ముప్పా ఫీడర్, నీవే ఫీడర్, అల్లీయన్స్ ఫీడర్, తెల్లాపూర్ ఏ జి ఎల్ ఫీడర్, 2 బి హెచ్ కె ఫీడర్ నుండి విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది.విద్యుత్ సరఫరా నిలిపివేయబడే ప్రాంతాలు:

1. ఉస్మాన్నగర్ ముప్పా రోడ్ మరియు పరిసర ప్రాంతాలు.
2. నీవే గార్డెన్
3. రాజపుష్ప, సాఫ్ట్వేర్ బిల్డబగ్ నుండి అల్లీయన్స్ బిల్డింగ్ వరకు అంతా విద్యుత్ తాత్కాలికంగా నిలిపివేయబడును.

మరియుజి

33/11%ఖు౨% ఎం ఐ జి సబ్సటేషన్ నుండి వచ్చే

1.11%ఖు౨% మైఫైర్ ఫీడర్ 9.00%ఖు౨% నుండి 10.00%ఖు౨% వరకు

2. హుడ ఫీడర్ 9.00%ఖు౨% నుండి 10.00%ఖు౨% వరకు3. ఎంఐజి ఫీడర్ 9.00%ఖు౨% నుండి 10.00%ఖు౨% వరకు

ఈ క్రింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. న్యూ ఎం ఐ జి మొత్తము,ఇందిరానగర్, ఏపీ కాలనీ, కె.బి కాలనీ, బోన్ సాయి అంతా, ఏ బ్లాక్ , హుడా కాలనీ , తెల్లాపూర్ విలేజ్,విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి క్షమించండి. కాలనీ వాసులందరి సహకారం కోరుతూ, ముందస్తుగా మీ అవసరాలను ప్లాన్ చేసుకోవాలని వినమ్రంగా అభ్యర్థిస్తున్నాం.గౌరవంతో, జి. శివ శంకర్ ఏఈ (ఆపరేషన్), ఎం ఐ జి సెక్షన్ ?? ఏ ఈ సెల్ నం: 9440813668 ?? సబ్ స్టేషన్ నం: 9492085993



## రజతోత్సవ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి....

పలు గ్రామాలలో రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి. శేఖర్ నాయుడు గారు మల్దకల్ (ప్రజా గొంతుక)

ఈరోజు గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారి ఆదేశాల మేరకు మల్దకల్ మండలం విఠలాపురం,ఎల్కూర్,నాగర్ దొడ్డి, మరియు పలు గ్రామాల్లో ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గ్రామాలనుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని డి.శేఖర్ నాయుడు పిలుపునిచ్చారు.... అదే విధంగా,గ్రామ పార్టీ నాయకులతో కలిసి రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మల్దకల్ మండలం నుంచి నియోజకవర్గ ఇన్చార్జ్ బాసు హనుమంత నాయుడు గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి రావాలి పిలుపునిచ్చారు... గ్రామాలలో ఉదయమే బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి, బస్సు ఎక్కి వరంగల్ కు బయలుదేరాలని సూచించారు....ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....తిరుమలేష్ విఠలాపురం నాగరాజు తిమ్మయ్య రమేషు ఆంజనేయులు ధరన్న సుధాకర్ గౌడ్సుదర్శన్ కేశన్న రాజు చిన్న కర్రెన్న కుమార్

## పహల్గాం ఉగ్రవాద దాడిని బిజెపి తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం


బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 25 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో విలేకరులతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడిలో చనిపోయిన హిందువుల మరణం హృదయ విచారకరమైన ఘటన దీనిని బిజెపి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామనిచనిపోయిన హిందువుల మరణం హృదయ విదారకమైన ఘటన పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు అమాయక హిందువులపై ఈ దారుణమైన దాడి చేశారు ఇది కేవలం ఓ ఉగ్రవాద చర్య మాత్రమే కాదు ఇది మన దేశ భద్రత, మన సంస్కృతి, మన ధర్మంపై జరిగిన ఓ కుప్పకూలే దాడి.ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వానికి మరియు భద్రతా దళాలకు మా పూర్తి మద్దతు ఉందని తెలియజేస్తూ, ఒకే ఒక ప్రశ్న గాఢంగా లేవనెత్తదలిచాం ఎంతవరకు మనం మౌనంగా ఉండాలిహిందువుల ప్రాణాలు విలువ లేనివేనా?ఈ దేశంలో ఉగ్రవాదులకి తగిన బుద్ధి చెప్పే సమయం రాలేదా ప్రభుత్వం ఈ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదుల్ని వెంటనే పట్టుకుని, బహిరంగంగా శిక్షించాలని . అంతేకాకుండా, ఈ సంఘటనలో బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరుగుతుందనిఇది కేవలం ఓ హిందువుల విషయంలో మాత్రమే కాదు ఇది దేశ భద్రతపై జరిగిన ఓ పగ తీర్చుకోలేని దాడి. అలాంటి పరిస్థితుల్లో మనం నిశ్శబ్దంగా ఉండటం తప్పు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా ఉండాలంటే, కేంద్ర ప్రభుత్వం ఇంకా బలమైన చర్యలు తీసుకుంటుందని . పాకిస్తాన్‌కు తగిన మూల్యం చెల్లింప చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్, పోల్ మహేందర్, భూత్ అధ్యక్షులు బాసని నవీన్, బత్తుల రాజేష్, పైడిమల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎంపీడీవో కి పిర్యాదు




తేది:25/04/2025

శ్రీయుత గౌరవనీయులైన మండల MPDO గారికి నమస్కరించి వ్రాయునది

విషయం: హుజూరాబాద్ మండల పరిధిలోని రోడ్లకు ఇరువైపుల ఉన్నటువంటి చెట్లకు గులాబీ రంగు వేసిన వారిపైన చర్యల కొరకై ఫిర్యాదు

మా మనవి ఏమనగా ఈ నెల అనగా 27/04/2025 రోజున జరుగుతున్నటువంటి BRS భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి సమావేశానికి ప్రచారం నిమిత్తము స్థానిక హుజూరాబాద్ MLA పాడి కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ మండలం లోని సింగపూర్ గ్రామం నుండి చిన్నపాపయ్యపల్లి గ్రామం వరకు మరియు పరకాల క్రాస్ రోడ్డు నుండి కందుగుల గ్రామం వరకు రహదారులకు ఇరువైపుల గల చెట్లకు BRS పార్టీ జరుపుతున్న రజతోత్సవా సభను ప్రచారం చేస్తూ పర్యావరణానికి నష్టం కలిగించే విధముగా మరియు పర్యావరణాన్ని పార్టీ సమావేశానికి వాడుకొని చెట్లకు అన్నింటికీ BRS పార్టీ కి సంబంధించిన రంగు గులాబీ రంగు వెయ్యడం జరిగింది ఆ రంగులో ఉన్నటువంటి కెమికల్స్ వల్ల ఆ చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది.కావున ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినటువంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోగలరని మనవి.

ఇట్లు

P. Nagaraju
పర్లపల్లి నాగరాజు
యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి
కరీంనగర్

చిన్నాల శ్రీకాంత్
నియోజకవర్గ ఉప అధ్యక్షులు
హుజూరాబాద్

P. Aravind
పంజాల అరవింద్
యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు
హుజూరాబాద్
Cell No: 8464968763

ఉమ్మడి సందీప్
యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి
హుజూరాబాద్

వాలసాని సుమన్
మండల ఉపాధ్యక్షులు
ఇల్లంతకుంట

దేవునూరి వినయ్
మండల ఉపాధ్యక్షులు
జమ్మికుంట

మండల ఉపాధ్యక్షులు జమ్మికుంట

Bhanshi Krishna
బీసాడి వంశీ
NSUI పట్టణ అధ్యక్షులు జమ్మికుంట

25/04/2025

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్

ఈ నెల అనగా 27/04/2025 రోజున జరుగుతున్నటువంటి బిఆర్ఎస్ భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి సమావేశానికి ప్రచార నిమిత్తం స్థానిక హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామం నుండి చిన్నపాపయ్యపాలి గ్రామం వరకు మరియు పరకాల క్రాస్ రోడ్ నుండి కందుగుల గ్రామం వరకు రహదారులకు ఇరువైపుల గల చెట్లకు బిఆర్ఎస్ పార్టీ జరుపుతున్న రజతోత్సవసభను ప్రచారం చేస్తూ పర్యావరణానికి నష్టం కలిగించే విధంగా మరియు పర్యావరణాన్ని పార్టీ సమావేశానికి వాడుకొని చెట్లకు అన్నిటికీ బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గులాబీ రంగు వేయడం జరిగింది. అ రంగులో ఉన్నటువంటి కెమికల్స్ వల్ల చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది కావున ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసువాలని యువజన కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ ఎంపీడీవో కి పిర్యాదు చేయడం జరిగింది. ఆ తరువాత బి ఆర్ ఎస్ పార్టీ చెట్లకి వేసినటువంటి గులాబీ రంగుని తొలగించి చెట్లకి సున్నాన్ని వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజికవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, హుజూరాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్, ఇల్లంతకుంట మండల ఉపాధ్యక్షులు వాలసాని సుమన్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్,అకినపల్లి శ్యామ్ మరియు జమ్మికుంట పట్టణ ఎం ఎస్ యు ఐ అధ్యక్షులు బీసాడి వంశీ కృష్ణ పాల్గొన్నారు.

# రజతోత్సవసభనువిజయవంతంచేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 25 :




హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఏప్రిల్ 27న ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ పిలుపునిచ్చారు. గండ్ర దంపతుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గాదె రాజేందర్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఎలుకతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభకు ప్రజలు, యువతి యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ధైనంపల్లి కరుణ్ బాబు, రంగు మహేందర్, ధైనంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడికి నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




ఈనెల 22వ తారీకు రోజున జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో అహ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఈరోజు చౌటుప్పలహల్గామ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి కోర్టు విధులను బహిష్కరించి బార్ అసోసియేషన్ హాల్లో సమావేశం నిర్వహించి అట్టి దాడిలో చనిపోయిన పర్యాటకుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి మరియు ఉపాధ్యక్షులు రాపోలు వేణు జాయింట్ సెక్రెటరీ పల్లె స్వాతి, కోశాధికారి రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్ లేడీ రిప్రెసెంటేటర్ నకిరే కంటి జ్యోతి కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాష మరియు మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్ మరియు సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి తడక మోహన్, మక్తాల నరసింహ, పాల పరమేష్, చామట్ల జంగయ్య, గర్దాసు రాఘవేందర్, పిట్టల భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రతికారం తీర్చుకోవాల్సిందే

కాశ్మీర్‌కి జీవనాధారమైన పర్యాటక రంగాన్ని దెబ్బ తీసే కుట్ర దేశ విశ్వాసాన్ని ఉగ్రవాదం గాయపరిచింది దేశంలోని ప్రతి పౌరుడూ భద్రతతో బతకగలడన్న నమ్మకాన్ని తిరిగి నిలబెట్టాలి దాడి వెనుక మతం కాదు.. ఆర్థిక విధ్వంసమే కాశ్మీర్ అందాలను హరించే కుట్ర పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపాల్సిందే..? దేశంలో ముస్లింలు భారత్ వెంటే.. పాకిస్తాన్ ఉగ్రవాద కుక్కలను తరిమికొట్టాల్సిందే ఈ దేశం తిండి తిని ఇతర దేశం పాట పాడితే సహించేది లేదుబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డిముస్లిం సోదరులారా కదలిరండి ఉగ్రవాదాన్ని తరిమికొడదాం.. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




పహల్గామ్‌లో జరిగిన ఈ దాడి కేవలం హింసకర చర్య కాదు, ఇది అమాయకుల ప్రాణాలను తీసిన విషాదం మాత్రమే.. అది కాశ్మీర్‌కి జీవనాధారమైన పర్యాటక రంగాన్ని, ఆ ప్రాంత ప్రజల మనసులను, మరియు ఒక దేశంగా మన విశ్వాసాన్ని గాయపరిచింది. ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడినవారికి, మరియు ఆ దారుణ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరికి నా గుండె నిండిన సానుభూతి తెలుపుకుంటున్నాను.ప్రభుత్వం తప్పనిసరిగా దీన్ని తీవ్రంగా తీసుకుని చర్యలు తీసుకోవాలి. కానీ కేవలం ప్రతీకారంతో కాదు ప్రజల నమ్మకాన్ని తిరిగి చెల్లించేందుకు, దేశంలోని ప్రతి పౌరుడూ భద్రతతో బతకగలడన్న నమ్మకాన్ని తిరిగి నిలబెట్టేందుకు..! , ప్రపంచంలో ఎన్నో ప్రదేశాలు చూసిన వ్యక్తిగా, నాకు తెలుసు ఒక ప్రదేశాన్ని మనం విశ్వసించి వెళ్లడం, అక్కడి ప్రజలపై నమ్మకం పెట్టడం అనేది చాలా బలమైన అనుభూతి. కానీ ఈ దాడి ఆ విశ్వాసాన్ని గేలికి పారేయాలనే కుట్ర. ఒక పర్యాటకుడి తండ్రిగా ఒక భరత మాత బిడ్డగా నేను దీన్ని ఖండిస్తున్నాను. దేశంపై దాడి చేయడం వల్ల వాళ్ల ఉద్దేశం స్పష్టమవుతుంది ఎక్కడా భద్రత లేదన్న భయం వ్యాపింపజేయడమే ఉగ్రవాదుల లక్ష్యం. దేశంలో కూడా మతాల మధ్య చిచ్చు పెట్టడమే వారి టార్గెట్. వాళ్ల టార్గెట్ కు మనం చిక్కితే దేశం సర్వనాశనమే. ఇక వాస్తవ విషయంలోకి వస్తేకాశ్మీర్‌కి పర్యాటకం అవసరం కాదు, అది ఊపిరిలాంటిది. శిఖారా నడిపేవాళ్ల హృదయం, గుర్రపు సవారీ చేసే పిల్లవాడి కళ్లల్లో వెలిగే ఆశ, కహ్వా అమ్మే అమ్మాయి ఇంటికి వెళ్లి అన్నం తినడం, ఇవన్నీ పర్యాటకంతోనే నడుస్తున్న జీవితం. ఒక్క రోజు లోనే వేలాది బుకింగ్‌లు రద్దయ్యాయి. ఆ భయం ఒక్కొక్కరి జీవనాన్ని తినేస్తుంది, ఉపాధిని నాశనం చేస్తుంది.కానీ ఇది ఉగ్రవాదుల ఉద్దేశపూర్వకమే. ఉగ్రవాదులకు ఇది యుద్ధం కాదు ౧ ఇది వ్యూహం. వాళ్లకు ప్రాణాలు తీసినంతలో సరిపోదు ౧ వాళ్లకు కావలసింది ఆర్థిక వ్యవస్థను కూల్చడం, ప్రజల మనోధైర్యాన్ని బద్దలు కొట్టడం, ఇంకా ముఖ్యంగా ౧ నిరాశను పెంచడం. ఎందుకంటే నిరాశే వారి అస్త్రం. ఆకలి తట్టుకోలేని కుటుంబం, భవిష్యత్తు కనిపించని యువకుడు, ప్రభుత్వానికి అందని చివరి ఊరిని చూసినప్పుడు ౧ అదే సమయం తీవ్రవాదులు తమ ప్రచారంతో వచ్చేది. వాళ్లు ఆశ చూపుతారు అక్కడి అపార్థంలో, స్నేహం చూపుతారు అక్కడి ఒంటరితనంలో, ప్రతీకారం చూపుతారు అక్కడి బాధలో. మతం పేరుతో కాదు ౧ అవకాశం లేని స్థితిలో పుట్టే కోపంతో తీవ్రవాదం మొదలవుతుంది.అందుకే ఇది మతం గురించి కాదు అని అర్థం చేసుకోవాలి. ఉగ్రవాదానికి మతం ఉండదు. అది భక్తి మీద కాదు, విభజన మీద ఆధారపడుతుంది. మనం ఒకరిపై మతం పేరుతో ఆరోపణలు వేస్తే, వాళ్ల విజయానికి మనమే దారి తీయడం. మన బాధను సంఘీభావంగా మార్చాలి. కాశ్మీర్ పట్ల మనం ఒక్కటిగా నిలబడాలి. ఇది కేవలం కన్నీటి మాటల సమయం కాదు ౧ ఇది చర్య తీసుకోవాల్సిన సమయం. మనం మళ్లీ ఆ విశ్వాసాన్ని కాశ్మీర్‌కు ఇవ్వాలి. మనం పర్యాటకాన్ని ప్రోత్సహించాలి, ప్రజలకు ఉపాధి కల్పించే మార్గాలు తలచుకోవాలి, చదువు, ఉద్యోగం, సమానత్వాన్ని తీసుకురావాల్సిన విధానాలపై ప్రభుత్వాన్ని వత్తిడి చేయాలి. ఈ విషాదాన్ని సోషల్ మీడియా వాదనలతో పాడు చేయకూడదు. మనం మన బలం చూపించాలి ౧ మన ఐక్యత, మన దృఢత, మన శాంతితో. ఈ భయం మన కథను రాయదు.మన కాశ్మీర్‌ను మేము వదలము. ఇంకా బలంగా పట్టుకుంటాము. మీరు మమ్మల్ని విడదీయలేరు. మేము ఒకటిగా ఉంటాం. మీ భయం కన్నా పెద్దదిగా మన ఐక్యత నిలుస్తుంది. పాకిస్తాన్ ఉగ్రవాది కుక్కలు ఎవరు వారిని చెండాడండి. మాతృభూమి యుద్ధంలో నేను సైతం అంటూ దిగడానికి సిద్ధంగా ఉన్నాను. నా ముస్లిం సహోదరులు కూడా దేశం మెంటే రావాలి. భారత్ మాతాకీ జై..! రామ్ రాబర్ట్ రహీం అందరూ ఒకటే.. దేశం జోలికి వస్తే ఊరుకునే పరిస్థితి ఉండదు శత్రువును అంతమొందించడం ఖాయం.. ఆ యుద్ధంలో మేము ప్రథమంగా నిలవడం ఖాయం. దేశమాత సేవకు ముస్లింలు సిద్ధంకండి. ఎవరో చెబితే దేశ సేవ చేయాల్సిన కర్మ మనకు పట్టలేదు స్వచ్ఛందంగా దేశమాత సేవకు తరలి వెళ్దాం.. ఉట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు దేశం కోసం తలపెడదాం.. దేవుడు ఒక్కడే అది రామ్ అయినా రహీం అయినా..! ఇది నా అభిప్రాయం ఎవరేమనుకున్న ఐ డోంట్ కేర్..ఈ దేశంలో పుట్టాము ఈ దేశం కోసమే ప్రాణాలు అర్పిస్తాం. భారత ప్రభుత్వం ప్రధాని మోడీ తీసుకునే ఏ నిర్ణయమైనా దేశ పౌరులుగా స్వీకరిస్తాం మీ వెంటే మేముంటాం.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి కృష్ణారెడ్డి

# ఎస్వీఆర్ హాస్పటల్లో అరుదైన చికిత్స..

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 25)సూర్యాపేట:





ఎటువంటి మేజర్ సర్జరీ లేకుండానే 70 ఏండ్ల బాధితుడికి మత్తు ఇంజక్షన్ ఇవ్వకుండా కిడ్నీ నుంచి రాళ్లను తొలగించినట్లు ఎస్వీఆర్ కిడ్నీ కేర్ డాక్టర్ సి సుబ్రహ్మణ్యం అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రం ఎస్వీఆర్ కిడ్నీ కేర్ హాస్పటల్లో చేసిన అరుదైన చికిత్స వివరాలను వైద్యులు వెల్లడించారు.సూర్యపేట జిల్లా మేళ్ళ చెరువు మండలం,రేవూరు గ్రామానికి చెందిన కన్నెబోయిన నరసయ్య 70ఏండ్లు బాధితుడు రెండు నెలల నుండి మూత్రశయంలో నొప్పితో బాధపడుతూ ఎస్వీఆర్ కిడ్నీ హాస్పిటల్ ను సంప్రదించారని డాక్టర్ తెలిపారు.బాధితుడికి స్కానింగ్ నిర్వహించగా రిపోర్ట్ లో 2,2.3,2.5 ఎంఎం స్టోన్ ఉండటంతో బాధితుడు నొప్పితో బాగా బాధపడుతున్నాడని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎండోస్కోపీ పద్ధతుల్లో నాలుగు గంటల పాటు వైద్యులు శ్రమించి మూత్ర నాళంలోకి సన్నని వంగే ట్యూబ్ యూరిక్ టెరోస్కోప్ ను కిడ్నీలోకి పంపించి అక్కడ ఉన్న మూడు రాళ్లను పగలగొట్టి కిడ్నీలో రాళ్ళను తొలగించామని తెలిపారు. ఈ పద్ధతి ద్వారా నొప్పి తక్కువగా ఉండి త్వరగా కోలుకోవడం జరుగుతుందని తెలిపారు.రాళ్లని తొలగించిన అనంతరం బాధితుడు కోల్కున్నాడన్నారు.అదే ఆపరేషన్ ద్వారా అయితే చికిత్స చేస్తే రెండు లక్షల ఖర్చుతో పాటు సంవత్సరం పాటు పూర్తి రెస్టు తీసుకోవాలని తెలిపారు. చికిత్స అనంతరం పేషెంట్ కు మెడిసిన్,దారి ఖర్చులకు వంద రూపాయలు ఆరోగ్యశ్రీ ద్వారా అందజేశారు. ఎవరైనా ఇలాంటి సమస్యలుంటే మా హాస్పిటల్లో సంప్రదించాలని తెలిపారు. అనంతరం పేషంటు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు, ఆరోగ్య శ్రీ ఆఫీసర్ సంకోజు మధుసూదనా చారి, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నాయక్ తండాలో ఉచిత వెటర్నరీ క్యాంప్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 25 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం సూర్య నాయక్ తండా గ్రామంలో వెటర్నరీ క్యాంపు పెట్టడం జరిగింది ఈ క్యాంపును గ్రామ రైతులు సానుకూలంగా సద్వినియోగం చేసుకున్నారు వారి యొక్క పశువులను భవిష్యత్తులో ఎటువంటి రోగాలు రాకుండా గాలి కుంట నివారణ టీకాలు వేయించుకోవడం జరిగింది ఈ క్యాంపు పెట్టిన తీన్మార్ జయ్ కి ప్రతిక్షణం ఊరి ప్రజల సౌలభ్యం గురించి ఆలోచిస్తూ ఊరి అభివృద్ధినీ చెయ్యాలనే సంకల్పంతో ముందుండి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ నేనున్నానని భరోసా ఇస్తూ అభివృద్ధి చెయ్యాలనే దీక్షలో ముందడుగు వేస్తున్న తీన్మార్ జయ్ పనితనాన్ని ఆ గ్రామ ప్రజలు మెచ్చుకుంటూ అతనిపై అభినందనలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# భూభారతి పైన అవగాహన సదస్సు.

14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారం






జుక్కల్ మండల కేంద్రంలోని రైతువేదిక, బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి%ష్ట్ర%లో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పంటలు సాగు చేసే పొలాల్లో ఫాం పాండ్స్ నిర్మించుకోవాలని, భూ గర్భ జలాలు అంతరించి పోతున్న తరుణంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేవిధంగా ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలు, కాంటూరు కందకాలు ఏర్పాటుచేసుకోవాలని రైతులకు సూచించారు. వీటి నిర్మాణాలవలన భూగర్భ నీటి సాంద్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీలో కనీసం 5 ఫామ్ పాండ్స్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం క్రింద ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది రైతులకు వివరించి ప్రోత్సహించాలని తెలిపారు.జుక్కల్ లో జరిగిన అవగాహన సదస్సులో రైతులు రమేష్, రాములు మాట్లాడుతూ రైతుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. స్థానిక అధికారులు ద్వారా సమస్యలు పరిష్కరించే విధంగా చట్టం తేవడం మంచి పరిణామం అని అన్నారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు.ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి నాగరాజ్‌కు సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన యువ నాయకుడు తోకల మురళీకృష్ణ

ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సహకారంతో సాయం – కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు
శంషాబాద్, ఏప్రిల్ 25 (రంగారెడ్డి జిల్లా బ్యూరో/ప్రజా గొంతుక)



శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన మల్కాజ్గిరి కంసమ్మ కుమారుడు నాగరాజ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలుసుకున్న యువ నాయకుడు తోకల మురళీకృష్ణ స్పందన చూపిస్తూ, వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించారు.ఇంతటితో ఆగకుండా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కు మంజూరయ్యేలా కృషి చేసి, స్థానిక శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ సహకారంతో లబ్ధిదారుడైన నాగరాజ్‌కు చెక్కు అందజేశారు.చెక్కు అందుకున్న సందర్భంలో మల్కాజ్గిరి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ,"ఆపదలో అండగా నిలిచిన మురళీకృష్ణ నిజమైన ఆపద్బాంధవుడు. ఇలాంటి హృదయంతో ముందుండే నాయకులు కొద్దిమందే ఉంటారు. మేము తెలిపే ధన్యవాదాలు తక్కువే," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మురళీకృష్ణతో పాటు పాల్గొన్న మాజీ కౌన్సిలర్ తోకల వియలక్ష్మికి కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు."మురళీకృష్ణ భవిష్యత్‌లో మరింత ప్రజాసేవ చేస్తూ, రాజకీయంగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశిస్తున్నాం," అని కుటుంబ సభ్యులు తెలిపారు.



## డైమండ్ జ్యువెలర్స్ ను ఆదరించాలి

సూర్యాపేటలో ఘనంగా డైమండ్ జ్యువెలర్స్ షోరూం ప్రారంభం
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 25)సూర్యాపేట :

సరికొత్త మోడల్స్, అద్భుతమైన డిజైన్లతో నూతనంగా ఏర్పాటు చేసిన డైమండ్ జ్యువెలర్స్ షోరూంను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఆదరించాలని డైమండ్ జ్యువెలర్స్ ప్రొప్రైటర్లు తెడ్ల పురుషోత్తం, పోలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో సీఎంఆర్ షాపింగ్ మాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డైమండ్ జ్యువెలర్స్ గోల్డ్, డైమండ్స్, అండ్ సిల్వర్ ఆభరణాల షోరూంను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెద్ద నగరాలకు వెళ్లకుండా సూర్యాపేట పట్టణంలోనే సరికొత్త మోడల్స్, అద్భుతమైన డిజైన్లతో మన్నికైన ధరతో అందించేందుకు డైమండ్ జ్యువెలర్స్ ను ప్రారంభించినట్లు తెలిపారు. సూర్యాపేటలో మొట్టమొదటిసారిగా బంగారు ఆభరణముల కొనుగోలుపై ఉచిత ఇన్సూరెన్స్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.దీని వల్ల బంగారు ఆభరణాలకు ఊహించని నష్టం, దొంగతనం జరిగినప్పుడు మరింత భద్రత లభిస్తుందన్నారు.తమ షోరూమ్ నందు కొనుగోలు చేసిన ఆభరణాలకు అత్యాధునిక క్యారెట్ మీటర్ ద్వారా ప్యూరిటీ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు చెప్పారు.బంగారు ఆభరణాల కొనుగోలు కలలను నిజం చేసేందుకు ప్రతినెల కొంత మొత్తం పొదుపు చేసేలా సేవింగ్స్ స్కీమ్ కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. డైమండ్ జ్యువెలరీస్ కు వినియోగదారుల నమ్మకమే అతిపెద్ద చిహ్నామని అన్నారు.డైమండ్ జ్యువెలర్స్ సేవలను అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫరూఖ్, వనమా వెంకన్న, తెడ్ల ప్రభాకర్, అఖిల్, పవన్,ఉమా, రుక్మిణి, అనురాధ,పల్లవి, దివ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురు చూస్తున్నారు

పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ విజయవంతం చేయాలి అంటూ... పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ...... కాంగ్రెస్ ప్రభుత్వం పై ... ప్రజలకు నమ్మకం పోయింది.... ప్రజలు మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారు ఈ యొక్క సభకి మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వెళ్లి విజయవంతం చేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునివ్వడం జరిగింది ఈనెల 27వ తేదీన వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ ముఖ్య మంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురుచూస్తున్నారు అని వారు మాట్లాడిన ప్రసంగాని ప్రతి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి చేరేలా చూడాలని అన్నారు.వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని అంతే కాకుండా సభకు వచ్చే నాయకులు కార్యకర్తలు జాగ్రత్తగా వచ్చి తిరిగి వెళ్లాలని భద్రతాపరమైన సూచనలను సూచించారు..

## 33/11 కే వీ సబ్స్టేషన్ మరమ్మతులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం ఏప్రిల్ 25,

33/11కే వీ అశోక్‌నగర్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కే వీ ఎల్ ఐ జి / హెచ్ఐజి ఫీడర్, 11కేవీ ఆర్ సి పురం ఫీడర్, 11కేవీ ఆర్ ఆర్ నగర్ ఫీడర్‌లపై విద్యుత్ అంతరాయం నివేదిక తేదీ: 26.04.2025 శనివారం 11 కే వీ ఫీడర్ మైంటెనెన్సు అండ్ ట్రీ ట్రిమ్మింగ్ వర్క్స్.

1) 9:30 %ూవీ% నుండి 11:30%ూవీ% వరకు11కే వి ఆర్ సి పురం ఫీడర్, ప్రభావిత ప్రాంతాలు:ఆర్ సి పురం, శ్రీనివాస్ నగర్ కాలనీ, దర్గా, గార్డెన్ ఏరియా, సండే మార్కెట్, సంగీత, ఐదు గుడి, బొంబాయి కాలనీ, ఈ ఎస్ ఐ హాస్పిటల్

2) ఆఫ్టేర్నూన్ 3%జూవ్ శీ 5ూవీ%11కే వి, ఆర్ ఆర్ నగర్ ఫీడర్ప్రభావిత ప్రాంతాలు: బీడీల్ క్వార్టర్స్ మరియు అపార్ట్మెంట్లు.

3)మార్నింగ్ 9:30%ూవ్ శీ 11:30ూవీ
%11 కె.వి ఎల్ ఐ జి / హెచ్ ఐ జి ఫీడర్
ప్రభావిత ప్రాంతాలు సార్
ఎల్ ఐ జి ??భారతి నగర్, ఎం.ఆర్.ఎఫ్ కాలనీ, మాక్ సొసైటీ కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము ధన్యవాదాలు %ర% అభినందనలు ఏ ఈ / ఓ పి / ఆర్ సి పురం టీజీస్పడీసీల్జి ఏఈ సెల్ నెం.9440813669
ఎఫ్ ఓ సి నెం.9381426262








## పల్లె ఆనంద్ కుమార్ దంపతులకుశుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్
శుభాకాంక్షలు తెలియజేసిన కారోబార్ రాజేశ్వర్ (రాజు)
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె ఆనంద్ కుమార్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కారోబార్ పెబ్బే రాజు రాజేశ్వర్ ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్నటువంటి నాయకుడు పల్లె ఆనంద్ కుమార్, అన్నా అంటే ఎక్కడున్నా సమస్య అడిగి తెలుసుకునే వ్యక్తి అలాంటి వ్యక్తి ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ.... నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ. ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటున్నటువంటి పల్లె ఆనంద్ కుమార్ దంపతులకు మరొకసారి పెళ్లిరోజు శుభాకాంక్షలు... కారోబార్ పెబ్బే రాజు రాజేశ్వర్ కొండారెడ్డిపల్లి



# కొవ్వొత్తులతో ర్యాలీ ఖబర్దార్ పాకిస్తాన్ అంటూ నినాదాలు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



కశ్మీర్ లోని పహల్గాం లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమాయక పర్యాటకులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య. ఈ దుచ్చర్యను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పెద్దపల్లి జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది. పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ సంస్థ జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఈ ఘటనను నిరసించడంతో పాటు మృతులకు ఘన నివాళులు అర్పించేందుకు ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో పాత్రికేయుల బృందం తో పాటు స్థానిక, ప్రజలు రాజకీయ పక్ష నాయకులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఉగ్రవాద కార్యక్రమాలను అడ్డుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే ఏ మంచి నిర్ణయానికైనా తాము స్వాగతిస్తామని, ఉగ్రవాదులను అంతం చేసేందుకు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఖబర్దార్ పాకిస్తాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టు సంఘం ప్రతినిధులు ముత్యాల నర్సయ్య,బాలసాని శ్రీనివాస్,మృతుంజయం, దాసరి రమేష్, చెరుకు శంకర్ లతోపాటు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, మేర శంకరయ్య, కర్ర శ్రీనివాస్ రెడ్డి,కర్కా మోహనరెడ్డి, గుండేటి రాహుల్, తుమ్మల మధుకర్, తోట గట్టయ్య, పల్లపు సదయ్య,మాటూరి లక్సయ్య, పిట్టల శ్రీనివాస్, తోట్ల ఉదయ్ కిరణ్, జంగా కనుకయ్య, ఇదా అజయ్, అటెపెల్లి విజేందర్,వేల్పుల రమేష్,లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం

పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య ప్రజాగొంతుక,చౌడాపూర్:



రైతుల సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎపుడు ముందువరుసలో ఉంటుంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున చౌడాపూర్ మండలంలోని చౌడాపూర్,మరికల్,మల్కాపూర్,కొత్తపల్లి గ్రామాలలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తగిన వసతులు కల్పించాలి,రైతులు దళారులను ఆశ్రయిస్తే నష్టపోతారు అని అన్నారు. రైతులు అందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే మి యొక్క వరి ధాన్యాన్ని అమ్ముకోవాలి అని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకోవచ్చేటప్పుడు మంచిగా ఆరపెట్టుకొని మట్టి,తాలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం సన్నారకం వడ్ల పైన క్వింటాల్ కి రూ. 2320 తో పాటు అదనంగా క్వింటాల్ కి 500 ల రూపాయల బొనస్ కూడా చెలిస్తుంది అని తెలిపారు. దీనిని రైతు సోదరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,మాజీ సర్పంచ్ శేఖర్,సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి,సత్య కుమార్,రాజేందర్ రెడ్డి,మరికల్ క్లస్టర్ ఎఈఓ వంశీ,వెంకటయ్య,మల్లికార్జున్,వెంకటేష్,శేఖర్,శివయ్య,మన్యం,శ్రీను,రఘు, బలరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతు సదస్సు లో వచ్చిన ధరఖాస్థులు కేటగిరి వారిగా వేరు. కలెక్టర్.

ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్.

లింగంపేట్ మండలంలో జరుగుతున్న రైతు సదస్సులలో రైతులు సమర్పించిన దరఖాస్తులను క్యాటగిరి వారీగా సేకరణ చేయడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రైతు సదస్సుల దరఖాస్తులను పొందుపరచడం తీరును కలెక్టర్ పరిశీలించారు. మండలంలో గురువారం వరకు 12 రెవిన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు, ఇప్పటి వరకు పలు రకాల సమస్యలపై 1416 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. ప్రతీ దరఖాస్తును పరిశీలించాలని సూచించారు. సదస్సుల అనంతరం దరఖాస్తులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాలు.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.

శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అటవీ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మద్దెల చెరువు నుండి పిట్లం వరకు గల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, అడవి కానీ ప్రాంతంలో చెట్లు నరికివేతకు అటవీ శాఖ అనుమతి జారీ చేయడం జరిగిందని తెలిపారు. అడవి కానీ ప్రాంతంలో ఉన్న చెట్లను శాఖాపరమైన పద్ధతిలో పరిహారం చెల్లించి తొలగించవలసిందిగా రోడ్లు భవనాల శాఖను కలెక్టర్ ఆదేశించారు. అట్టి ఫారెస్ట్ రీచ్ లో స్టేజి 1 పర్మిషన్ కొరకు వెంటనే చర్యలు తీసుకొని పనులు మొదలు పెట్టవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, రోడ్లు భవనాల శాఖ ఈఈ రవి శంకర్, ఎఫ్.డి. ఒ. రామకృష్ణ, ఎఫ్.ఆర్. ఒ. రవి, ఏఈఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేద కుటుంబ లకు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలి. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్.

నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రం లోని కే.జయశ్రీ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. తాను, తన భర్త కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషించు కుంటున్నామని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న షెడ్ లో నివసిస్తున్నామని, తన కున్న ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఇతర సిబ్బంది ఉన్నారు.

# మిషన్ భగీరథ పైపులైను పనులను వేగవంతం చేయండి. జిల్లా కలెక్టర్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్

మిషన్ భగీరథ పైప్ లైన్ పను లు వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్గుల్ (నిజామాబాద్ జిల్లా) నుండి కామారెడ్డి కి సరఫరా చేసే మిషన్ భగీరథ 14 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న వివరాలు ఎరోజుకు ఆరోజు సమర్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రోజువారీ కామారెడ్డి కి వస్తున్న నీరు వార్డుల వారీగా సరఫరా చేస్తున్న వివరాలు ప్రతీరోజు సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో రీచార్జ్ స్ట్రక్చర్స్ నిర్మాణాలు చేపట్టాలని, ఇంకుడు గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వచ్చే వర్షాకాలం నాటికి రేచర్జ్ స్ట్రక్చర్స్ నిర్మించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్ర కుమార్, ఈఈ నరేష్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, ఏఈఈ శంకర్, తదితరులు పాల్గొన్నారు.





# ధన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలి ఆకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది. జిల్లా కలెక్టర్. ఆశీష్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.

రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం గాంధారి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, తహసీల్దార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 25 (ప్రజాగొంతుక) :

మాదాపూర్ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పద్మావతి ఆర్ట్స్ అకాడమీ సూత్ర ఇన్స్టిట్యూట్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో గురువు క్రాంతి కిరణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, పుష్పాంజలి, హిమగిరితనయే, జతిస్వరం, మూషిక వాహన, రామాయణ శబ్దం, బృందావన నిలయేహ్, నమశ్శివాయతే, చక్కని తల్లికి, దశావతరాలు మొదలైన అంశాలకి సహస్ర, లక్ష్మి అమూల్య, అదితి, దేవంశీ, చర్విత, పర్ణిక, ప్రద్యుతి, వణ్మయి, వీక్షిత్ , వినమ్ర, విశాఖ, క్షిరాజా, ఆరాధ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# ఉగ్ర దాడులను నిరసిస్తూ క్రొవొత్తుల నిరసన ర్యాలీ...

– ర్యాలీలో పాల్గొని సంతాపం వ్యక్తం చేసిన...– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...
– మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజాగొంతుక)




గద్వాల జిల్లా కేంద్రంలో నేడు కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడులను నిరసిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ...మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం క్రొవొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.పాత బస్టాండు నుండి క్రిష్ణవేణి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు..ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గ%శీ% లో ఉగ్రవాదులు పర్యాటకులను 27 మందిని పొట్టన పెట్టుకున్న ఘటనను నిరసిస్తూ,కాశ్మీర్ ఘటనను ముక్తకంఠంతో ఖండిం చారు.ఇలాంటి సంఘటనలు పునారా వృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,డిటిడిసి నర్సింహులు, శ్రీనివాస్ గౌడ్,భాస్కర్ యాదవ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డి.ఆర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామి రెడ్డి,పు లిపాటి వెంకటేష్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పాతపాలెం ఆనంద్ గౌడ్,సురే ష్,జమ్మిచేడు ఆనంద్,టిఎన్ఆర్ జగదీ ష్, వెంకటస్వామి ఆచారీ,మహేష్, కౌసర్ బేగ్, సామి,మ్యడం రామకృష్ణ, తిమోతి, నాగరాజు,కృష్ణయ్య గౌడ్, బంగీ నవీ న్,నారాయణ,రాజారెడ్డి,సతీష్,దడవాయి నర్సింహు లు ,మద్దిలేట్టి,కృష్ణయ్య యాదవ్,భాస్కర్, కీఫాయి త్ ,మనో జ్,హఫీజ్ లు తదితరులు ఉన్నారు.

# ప్రజా ఉద్యమాలలో నేలకొరిగిన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ

ప్రజా వ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పాలి : ఇస్లావత్ దశరథ్ నాయక్




శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 25 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ లో యం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 24నుండి 30 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను శుక్రవారం నడిగడ్డ తండాలో పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు దేవనూరి నరసింహ అధ్యక్షతన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యం సి పి ఐ (యు )మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్ మాట్లాడుతూ తాడిత పీడిత ప్రజల కోసం మనిషిని మనిషి దోపిడి చేసే వ్యవస్థ మార్పు కోసం , దొరల దోపిడి దారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ ఇండ్లు లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కావాలని ఉప్పెనల ఉధృతమైన ప్రజా పోరాటాలను చూసిన నాటి పాలకవర్గ పార్టీ అయినా కాంగ్రెస్ అండదండలతో భూస్వాములు , ప్రజా కంఠకులు , పీడిత ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి సాగించిన మారణ హోమంలో ఆణిముత్యం లాంటి విప్లవ ముద్దుబిడ్డలు నేలకొరిగారని గుర్తు చేశారు .కష్టజీవుల రాజస్థాపన కోసం రాజీలేని పోరాటాలు నిర్మించి , ఈ దోపిడి రాజ్యం సృష్టించిన అనేక నిర్బంధాలను , దాడులను , పోలీస్ చిత్రహింసలను ఎదుర్కొని సుదీర్ఘ పోరాటాలలో ప్రయాణిస్తూ అనారోగ్యాలతో మరణించిన కామ్రేడ్స్ అందరిని స్మరిస్తూ వారు చూపిన బాటలో వాటి నిర్మాణాన్ని బలోపతం చేయడానికి అమరవీరుల త్యాగాలు ముందు తీసుకెళ్లడానికి ఎర్ర జెండాను అంకితమై పనిచేసిన అమరవీరుల ఆశయాల చాలా గొప్పవి పేద ప్రజలకు వైద్యం విద్య ఉచితంగా అందించే వరకు ఈ పాలకవర్గ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులు కర్ర దానయ్య, కమిటీ సభ్యులు దేవనూరి లక్ష్మి, డివిజన్ నాయకులు ఎస్ కే గౌసియా బేగం, స్థానిక పార్టీ సభ్యులు, ఖైరునిషా బేగం, జేబునిస బేగం, ముఖేశ్వరి మనీషా, సంధ్య పాల్గొన్నారు .

# మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి.

ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిరసన
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 25)సూర్యాపేట:

మావోయిస్టులతో శాంతి చర్చలు వెంటనే జరపాలని సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య అన్నారు. శుక్రవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని, మావోయిస్టుల పై, ఆదివాసుల పై జరుగుతున్న డమన కాండం ఆపివేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఉద్దేశంతో మావోయిస్టులను, ఆదివాసులను అడవుల నుంచి వెళ్లగొట్టేందుకు అడవులలో ధమనకాండ కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. 2026 లో మావోయిస్టు రహిత దేశంగా ప్రకటిస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా అనడం సరికాదన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ప్రజల హక్కుల కోసం, ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం మావోయిస్టులు పోరాటం చేస్తున్నారన్నారు. వారిని గత కొన్ని రోజులుగా బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ చంపడం తగదన్నారు. భారత రాజ్యాంగానికి లోబడి పాలన చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరపాలని లేకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అడవులను, అడవులలో జీవించే ఆదివాసులను హననం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని కోరినారు.గత రెండున్నర శతాబ్దాలుగా ఆనాటి కాంగ్రెస్ పార్టీ నేటి బిజెపి పార్టీ ఆదివాసుల కనీస హక్కులను జీవించే హక్కును కాలరాస్తూ కార్పొరేటు హిందుత్వ పేరుతో పరిపాలిస్తున్నట్టు అడవులలోని ఖనిజ సంపదను దేశీయ, విదేశీయ కార్పొరేట్లకు దోచిపెట్టడాన్ని సల్వాన్జుడు ఆపరేషన్ గ్రీన్ హంట్ మొదటి దశ రెండవ దశ 2005 నుండి 2011 వరకు ఆపరేషన్ సమాధానం ఆపరేషన్ ప్రహార్ నుండి 2017 వరకు అటు తర్వాత ఆపరేషన్ కగార్ ప్రారంభించి మతం పేరిట నక్సలైట్ల పేరిట ఆదివాసులను ఎన్కౌంటర్ ద్వారా హత్య చేస్తూ ఉన్నారని అన్నారు. భారతదేశంలో 2026 మార్చి వరకు కమ్యూనిస్టు పార్టీలను లేకుండా స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రకటించటం విచారకరమని అన్నారు. బుద్ధి జీవులుగా మనమంతా ఐక్యంగా రాజ్యయుద్ధాన్ని ఓడించాలని కోరినారు .ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మట్టి పెల్లి సైదులు, కోట గోపి, ఆవుల నాగరాజు,నారా బోయిన వెంకట్ యాదవ్, రేపాక లింగయ్య, యోగానంద చారి, మండడి వెంకటరెడ్డి ,నల్లెడ మాధవరెడ్డి, కరీం, వెంకటేశ్వర్లు, జోసఫ్ కన్నా, కోటయ్య, కునుకుంట్ల సైదులు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.




# పర్యాటకులపై ఉగ్ర దాడి పిరికి పందల చర్య

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 25)సూర్యాపేట:

జమ్మూ-కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికి పందల చర్య అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. సుందరమైన ప్రాంతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీగా బయలు దేరి నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులతో అమరులైన వారి ఆత్మశాంతికి కల్గాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్రదాడులు జరుగుతున్నాయని ఆక్షేపించారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైన ప్రజల పైన తుపాకీ తూటాలు ఎక్కు పెట్టడం నీతిమాలిన చర్య అని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్లో శాంతిభద్రతలను పునరుద్ధరించామన్న మోడీ, అమిత్ షా ప్రచారం బూటకమని తేలిపోయిందన్నారు.అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను మట్టి కల్పించాలన్నారు.పర్యాటకులపై దాడి చేయడం చాలా బాధాకరమన్నారు.దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పాకిస్తాన్ తీవ్రవాదులను శిక్షించాలని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం,కరిముల్లా జావిద్ బేగ్,పోలగాని బాలు గౌడ్,చింతమళ్ళ రమేష్, అన్నమయ్య రాము, సిద్దిక్,బొడ్డు సాయి కృష్ణ గౌడ్,కస్పరాజు రమేష్,కోడి శివ యాదవ్,మద్దే బోయిన శ్రీనివాస్, తిరుమలేష్, బొజ్జ సంజయ్,ఆలేటి మాణిక్యం,నాగుల వాసు, ఆయూబ్ ఖాన్, పందిరి మల్లేష్, పిడమర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో శ్రీ.శ్రీ.శ్రీ ఎల్లమ్మ బోనాలు

ప్రజా గొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం రోజున శ్రీ.శ్రీ.శ్రీ.రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారుఅనంతరం మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మేకపోతులు,కోడిపుంజులతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెలించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు, మహిళలు,చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నందు ఎమ్మార్వో పొన్నం చందర్ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు చేతుల మీదుగా వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం సంవత్సరం నుండి 14 15 నెలల వరకు కూడా కళ్యాణం చెక్కులు వచ్చేవి కావు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు ఐదు నెలలకే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు బద్రునాయక్ బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు జనప్రియ కుమార్ వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉగ్రవాది దాడిని ఖండిస్తూ..

# మరణించిన వారికీ శాంతి పాటించిన ముస్లిం సోదరులు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి 22 ఏప్రిల్ 2025 శుక్రవారం రోజున పహల్గాం టూరిస్ట్ ల పై ఉగ్రవాది దాడి జరిగినది అందులో 27 మంది టూరిస్టులు మరణించారు, ఈ విషయం పై ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామం జామ మస్జీద్ జుమా నమాజ్ తర్వాత ముస్లిం సోదరులు మరియు మత పెద్దలు ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ పహిల్గంలో మరణించిన టూరిస్ట్ ల కోసం శాంతి పాటించారు భారతదేశ ప్రధానమంత్రి కి మరియు అమిత్ షా కి ఈ సంఘటనా చేసిన ఉగ్రవాదులను శిక్షించాలని కోరుకుంటున్నాం పేర్కొన్నారు.